సంపుటం 18 సంచిక

స్థాపితము 1926

గోలకొండపత్రిక

26—3—1960 శనివారం

హైదరాబాదు

సంపాదకుడు: పి.వి. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు
7 నయాపైసలు

కుండా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

కుండా, (నీలగిరి) మార్చి 25:

కుండా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు నేటి సాయంత్రం ప్రధాని నెహ్రూ సమక్షంలో ప్రారంభోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ అధ్యక్షత వహించారు.

రు. 35 కోట్లతో నిర్మించబడిన ఈ విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రానికి స్త్రీ పురుష కార్మికులిద్దరు ప్రారంభోత్సవం చేశారు. ప్రాజెక్టు ప్రాంతమంతా కనుల పండువుగా విద్యుత్ దీపాలతో అలంకరించబడినది.

బెంగుళూరులో గడియారాల ఫ్యాక్టరీ

కొత్తఢిల్లీ, మార్చి 25

భారత ప్రభుత్వము మరియు సిటిజన్ వాచ్ కంపెనీ (జపాన్) మధ్య భారతదేశములో గడియారాల ఫ్యాక్టరీస్థాపనకై నేడు ఒప్పందముపై సంతకాలు జరిగాయి.

బెంగుళూరులో ఈ ఫ్యాక్టరీ హిందుస్థాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీకి చేరువగా ఏర్పరచబడుతుంది. ఫుల్ లివర్ 17 జ్యువల్స్ షాక్ ప్రూఫ్ గడియారాలు చౌకరకమువి మధ్యరకమువి రోజులో తయారు చేయబడుతవి. 1962 నుండి ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. తొలి సంవత్సరము 120వేలు ఆ తర్వాతనుండి పటా 360వేల చేతిగడియారాలు రోజులో తయారవుతాయి.

101194.

భూ సంస్కరణల ముసాయిదా ప్రతిపాదనలపై చర్చ

దక్షిణాఫ్రికాపై భద్రతాసమితి సమావేశం

న్యూయార్క్, మార్చి 25

దక్షిణాఫ్రికా కల్లోలాన్నిగురించి చర్చించడానికై భద్రతా సంఘం తక్షణమే సమావేశం కావాలని ఐక్యరాజ్యసమితికి చెందిన ఆఫ్రోఏషియా రాజ్యాలు గతరాత్రి సమావేశమై తీర్మానించాయి.

29 దేశాలూ నిన్నరాత్రి 2 గంటల పాటు చర్చలుజరిపి ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించాయి.

ఆఫ్రేషియా దేశాలు దక్షిణాఫ్రికా కల్లోలాలపట్ల తీవ్రదృక్పథాన్ని కలిగి ఉండడమేగాక ఆసమస్య తక్షణమే సమితి చర్చించడం తప్పనిసరి అనిభావిస్తున్నాయనీ సమితి సమావేశాన్ని కోరుతూ లేఖ రేపు పంపబడుతుందనీ ఆఫ్రోఏషియా దేశాల సమావేశానికి అధ్యక్షతవహించిన ఒమర్ అబ్దుర్ హమీద్ అదిక్ విలేకరులకు చెప్పాడు

ఏకప్రశ్నకు భారత ప్రతినిధి జవాబిస్తూ ఇకముందు ఇటువంటి దురాగతాలు హత్యాకాండలు జరుగకుండ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆఫ్రేషియా రాజ్యాలు కోరుతున్నాయని పేర్కొన్నాడు.

ఆఫ్రేషియా దేశాల అభ్యర్థననుసరించి సోమవారమో లేదా మంగళవారమో భద్రతాసమితి సమావేశం కాగలదని భావించబడుతున్నది.

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ ధాగ్ హామర్షెల్డునుకలిసివచ్చిన తరువాత అమెరికా ప్రతినిధి భద్రతా సమితికి యీనెల అధ్యక్షుడు అగు హెన్రీకాబట్ లాడ్జు విలేకరులకు పై విషయాన్ని తెలియబరిచాడు. అధికారపూర్వకంగా ఆఫ్రేషియా దేశాలనుండి లేఖ వచ్చినతరువాత కచ్చితమైన తేదీ నిర్ణయమౌతుందట.

ఈ అభ్యర్థన లేఖను తయారుచేయడానికి ఏర్పాటైన 5 రాజ్యాల సంఘంలోని 4 రాజ్యాలు- ఇండియా, సిలోన్, మలయా, ఘానాలు- కామన్వెల్తు సభ్యరాజ్యాలు. ఈసంఘంలోని మరో రాజ్యం మొరాకో.

భద్రతాసమితిలో దక్షిణాఫ్రికా సమస్య చర్చించడానికి అమెరికా అంగీకరిస్తుందా అని ప్రశ్నించగా హెన్రీ కాబట్ లాడ్జు సమితియీవిషయాన్ని (రంగుజాతుల సమస్య) చర్చించాలని యీవరకే అభిప్రాయం తెలిపిఉన్నట్లు మీకుతెలుసునుగదా అన్నాడు. నిన్నటే లాడ్జు పాకిస్థాన్ ప్రతినిధి ప్రిన్స్ అలీ ఖాన్‌ను కలిసికూడా చర్చించాడు.

ఆల్విన్ మెటల్ వర్క్సును ప్రభుత్వం గైకొనాలి

అంచనాలకమిటీ నివేదిక

హైదరాబాద్, మార్చి 25

హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్ కంపెనీని ప్రభుత్వాధ్వర్యంలోనే ప్రభుత్వ సంస్థగా నిర్వహించుకుంటే బాగుండేదని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ తన నివేదికలో అభిప్రాయం వెల్లడించింది. మేనేజింగ్ ఏజంట్లకుఅమ్మిన 5740 వాటాలను తిరిగి కొని కంపెనీని స్వాధీనంచేసుకొనే విషయమై ప్రయత్నాలుజరుపాలనికూడా సూచించబడింది.

ప్రస్తుతం యీకంపెనీలో ప్రభుత్వానికి 48.5 శాతం వాటాలున్నాయి.

అంచనాల కమిటీ తన నివేదికలో 1942 లో కంపెనీ స్థాపననుండి దాని నిర్వహణ వివరాలను సమీక్షించింది. 1956 లో ఎయిడస్ మూలధనం ఎంత ఉందో దాదాపుఅంతదాకా అంటే 54 లక్షలవరకూ నష్టం కనిపించింది. అప్పుడు కంపెనీని బిర్లాలు చేపట్టి ఒక్క ఏడాదిలో లాభాలు చూపించారు.

ఆల్విన్ మెటల్ వర్క్స్ కంపెనీని చేపట్టి ప్రభుత్వం నిర్వహించదలిస్తేఇదే అదను అని అంచనాల కమిటీ పేర్కొన్నది.

ప్రస్తుతం 48.5 శాతం వాటాలకు ప్రభుత్వం తగ్గని పక్షంలో అమ్మివేసిన వాటాలను తిరిగి కొనే హక్కు ప్రభుత్వానికి 1969 ఏప్రిల్ 1వరకూ ఉన్నది.

ఈ కంపెనీని నిర్వహించడానికి ప్రభుత్వం అదనంగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరమేమీ లేదనికూడా అంచనాల కమిటీ వెల్లడించింది.

జంటనగరాలలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు

పనిలో ప్రవేశం

హైదరాబాద్ మార్చి 25

స్టేట్ బ్యాంక్ ఫెడరేషన్ నన్న సాయంత్రం గత 21 రోజుల నుండి కొనసాగుతున్నసమ్మె విరమణకు తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు నేడు పనిలో ప్రవేశించారు. ఈ రెండు శాఖలలో 125 మంది పని చేస్తున్నారు. శాఖమండ్రిలోని స్టేట్ బ్యాంకు బ్రాంచిలో పనిచేసే 44 మందిఉద్యోగులు గూడ నేడు పనిలో చేరారు.

కేంద్ర రెవెన్యూపాలన వ్యవహారమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ఈమధ్య హైదరాబాదులో రవీంద్రుని శతాబ్ది జయంతి స్మృతి చిహ్నంగా నాటకప్రదర్శనశాల "రవీంద్రభారతి"కి శంకుస్థాపనచేశారు, చిత్రంలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉపముఖ్యమంత్రి శ్రీ వి. రంగారెడ్డి ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారలు కలరు.

త్వరలోనే మంత్రి మండలి తుదినిర్ణయం

కుటుంబకమతం తరి 9 ఎకరాలు ఖుష్కి 72 ఎకరాలు

హైదరాబాద్, మార్చి 25

నేటి సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో భూ సంస్కరణలకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలపై మూడు గంటల పాటు చర్చ జరిగింది.

ఈ ముసాయిదా ప్రతిపాదనల ప్రకారం కుటుంబక మతం 9 ఎకరాలు తరినుండి 72 ఎకరాలు ఖుష్కి వరకు ఉండగలదు. కుటుంబక మతపు గరిష్ఠ ప్రమాణం దీనికి నాల్గున్నర రెట్లు ఉంటుంది. ఇది భూమి నాణ్యతను బట్టి నిర్ణయింపబడగలదు.

తరిభూములు కుటుంబకమతానికై నాల్గు రకాలుగా వర్గీకరింపబడినవి. ఈ రకాలనుబట్టి 9 ఎకరాలు 12 ఎకరాలు, 15 ఎకరాలు, 27 ఎకరాలు కుటుంబకమతంగా ఉంటాయి. ఖుష్కి భూములు మూడు రకాలు చేయబడుతవి. అనగా కుటుంబకమతం 36 ఎకరాలు 55 ఎకరాలు 72 ఎకరాలు భూమినాణ్యతనుబట్టి ఉంటుంది.

సర్వీస్ ఇనాము భూములు మతధర్మ సంస్థలక్రిందగల ఇనాంభూములు ప్రభుత్వం నిర్ణయించు 'స్టాండర్డుప్రకారం సేద్యంచేయబడే జిల్లాకులు (వానిని విభాగించడంవల్ల ఉత్పత్తిదెబ్బతినే పక్షాన) ఈభూసంస్కరణ బిల్లు పరిధిలోనికిరావు.

రాష్ట్రమంత్రిమండలి ఈప్రతిపాదనలపై తుదినిర్ణయాన్ని తీసుకొంటుంది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ శ్రీయుతులు బాబయ్య చౌదరి జి. బూసన్న కాకాని వెంకటరత్నంగారల సభ్యులుగా చేర్చుకొన్నది.

బ్రిటన్‌లో తయారైన కొత్త రకం మోటారుకారు

లండన్, మార్చి 25

అన్ని ఋతువులలోనూ హాయిగా ప్రయాణం చేయడానికి వినియోగపడే కొత్తరకం హెరాల్డు మోటారుకారును మార్చి 10 వ తేదీన జెనీవాలో ప్రదర్శించారు. టాపును తీసేసి హాయిగా ప్రయాణం చేయవచ్చు. అనుకోకుండా వాన వస్తే అర నిమిషంలో టాపు వేసుకోవచ్చు. బ్రిటనులో తయారైన ఇటువంటివాటిలో ఇదే మొదటి మోటారుకారు.

సోమవారంనాడు లోకసభలో దక్షిణాఫ్రికాపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 25

దక్షిణాఫ్రికాలో జరిగిన కల్లోలాలనుగురించి మార్చి 28 వ తేదీ సోమవారంనాడు లోకసభలో చర్చ జరుగుతుంది. ప్రధానినెహ్రూ ఆరోజున ఒక ప్రకటనచేస్తారు. నేడే విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీసత్యనారాయణసిన్హా వెల్లడించారు

దక్షిణాఫ్రికా పద్ధతి ప్రపంచానికే సిగ్గుచేటు

భారత జాతీయకాంగ్రెసు విచారం: కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో కల్లోలాలపై చర్చావకాశం

న్యూఢిల్లీ, మార్చి 25

మానవ హక్కులకోసం, గౌరవప్రద జీవనంకోసం శాంతియుతంగా పోరాడుతున్న దక్షిణాఫ్రికాప్రజలపై అక్కడిప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఘోరహింసాకాండను జరిపినందుకు తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ నష్టపోయిన కుటుంబాలకు భారత జాతీయ కాంగ్రెసు తన సానుతాపాన్ని తెలియబరిచింది.

దక్షిణాఫ్రికా హత్యాకాండల్ని నిరసిస్తూ భారత జాతీయ కాంగ్రెసు కావించిన ప్రకటనను ప్రధాన కార్యదర్శి సాదిఖలీ విడుదల చేశారు. విచక్షణా రహితంగా ఘోరమైన అత్యాచారాల్ని జరిపి హింసాకాండకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం పూనుకున్నందుకు ఈ ప్రకటనలో కాంగ్రెసు నాగరక ప్రపంచమంతా విచారిస్తున్నదని పేర్కొన్నది. దక్షిణాఫ్రికాలో అనుసరించబడుతున్న మూలపల్లె పద్ధతిని ప్రపంచమంతా ఏనాడోనిరసించింది, అయినా అది కొనసాగింపబడడం ప్రపంచానికే సిగ్గుచేటు అనికాంగ్రెసు ప్రకటించింది. జాత్యహంకారాన్ని ఎదిర్చి మూలపల్లె విధానానికి తమనిరసన తెలపడం దక్షిణాఫ్రికన్‌లకు సహజమైన విషయమే. మానవతాసమానత్వాల ప్రాతిపదికపై కొత్తవ్యవస్థఏర్పడేవరకూ శాంతి ఉండబోదని జాగృతిగన్న ఆఫ్రికన్‌లు ఎరుగుదురు అని ఈ ప్రకటనలో ఉంది.

గైకొనాలని ఆయన ప్రతిపాదించాడు కూడా

ఉగాదినాడు ద.ఆఫ్రికా సంతాప దినం

దక్షిణాఫ్రికా నగరాలలో సాగిన దారుణ హింసాకాండ పట్ల నిరసన పూర్వకంగా (తెలుగు ఉగాది) సోమవారం నాడు దక్షిణాఫ్రికా సంతాప దినంగా పరిగణించాలన్న పిలుపును ట్రాన్స్‌వాల్ భారతీయ కాంగ్రెసు బలపరచ నిశ్చయించినట్లు జోహాన్సుబర్గునుండి వార్త చేరింది. ఆ రోజున హర్తాళ్ చేసి భారతీయులంతా దుకాణాలు మూసి ఇండ్లలో ఉండాలని కోరబడింది.

ప్రధాన నగరాలలో నిషేధాజ్ఞలు

జోహాన్స్‌బర్గు, మార్చి 25:

జోహాన్స్‌బర్గు, దర్బాన్, కేప్ టౌన్ మున్నగు దక్షిణాఫ్రికా ప్రధాన నగరాల్లో నిన్నటినుండి జూన్ 30 వరకు అన్నిజాతుల వారి సమావేశాలూ నిషేధించబడ్డాయి.

అనుమతిపత్రాలు లేని నారి అరెస్టులు ఇంకాసాగుతూ నేఉన్నాయి.

నిన్ననిషేధాజ్ఞలను దక్షిణాఫ్రికా న్యాయశాఖామంత్రి డా॥ ఫ్రాంకాయిస్ ఎరాస్‌మస్ జారీచేశాడు ఏరైనా సమావేశానికి అనుమతివ్వదలిస్తే ఆప్రాంతపు చీఫ్ మేజస్ట్రేట్ ఇవ్వవచ్చు. ఈనిషేధాజ్ఞలుకర్యాన్‌కు 56 మైళ్ల దూరానగల పీటర్ రిట్జుబర్గు రాష్ట్రానికికూడా వెడుతాయి.

ఇండ్లసోదాలు

అపరాధ పరిశోధక శాఖవారు నిన్న తెల్లవారుజామునుండి కేప్ టౌన్‌లోని తెల్లవారి ఇండ్లు, ఆఫ్రికన్లఇండ్లు కూడా సోదా ప్రారంభించారు.

ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసుదేశవ్యాప్తంగా అనుమతిపత్రాల వ్యతిరేక ఉద్యమం ప్రారంభింపదలచినట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని ప్రధాని హెర్రింగ్ వెర్వోర్డు ప్రకటిం

[చివర పేజీ చూడుడు.]

నేపాల్ చైనా సరిహద్దు ఎల్లల నిర్ణయం

కొన్నిమైళ్ళ ప్రాంతమే వివాదంలో కలదని నేపాల్ ప్రధాని

హాంగ్ కాంగ్, మార్చి 25

తమదేశం మరియు చైనా మధ్య సరిహద్దు నిర్ధారణ కొన్ని నెలల్లో ముగియగలదని నేపాల్ ప్రధాని కొయిరాలా నేడు సూచించారు.

పెకింగ్‌లో తాము కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అనుసరించి రెండు దేశాల సరిహద్దు కమిషన్ ఒకటి ఏర్పరచబడగలదని అది త్వరలో తనపనిని ప్రారంభించగలదని కొయిరాలా అన్నారు. చైనా - నేపాల్ సరిహద్దులవిషయమై భారత దేశంలో సంప్రదించాల్సిన అగత్యం లేదని ఈ వ్యవహారం తమకు మాత్రమేసంబంధించినదని పత్రికాప్రతినిధులు అడిగిన ఒకప్రశ్నకు సమాధానమిచ్చారు.

చైనా - నేపాల్ మధ్య కొన్ని మైళ్ల ప్రాంతం మేరకే వివాదం కలదని గత 50 లేక 60 సంవత్సరాలనుండి నేపాల్ చైనాల మధ్య ఎట్టి సరిహద్దు వివాదం పొడసూపలేదని విశదము చేశారు నేపాల్ ప్రధాని గడచిన 12 నెలల్లోచైనీయులు తమ భూభాగము పైకి దొచ్చుకొని వచ్చినట్టు తాము ఎరుగమని అన్నారు. కొయిరాలా తాము మావ్ సేటుంగ్‌నుదర్శించామని వారి ఆరోగ్యం బాగానే ఉన్నదని మావ్‌ను గూర్చి మంచి అభిప్రాయము తమకుపర్చడినదనిఅన్నారు. చైనాలో మిమ్ముల ఆకర్షించినదేమిటి? అన్న ప్రశ్నకు అక్కడ అంగబలం పూర్తిగా వినియోగంలోనికి తేబడుతున్నదని ప్రతి ఒక్కరికి దేశాభివృద్ధి గూర్చి పరిజ్ఞానమైన ఆకాంక్షకలదని అన్నారు

వచ్చే నెల ఢిల్లీకి చైనా ప్రధాని వచ్చినప్పుడు తిరుగు ప్రయాణములో ఆతను నేపాల్‌నుదర్శించగలడనికొయిరాలా అన్నాడు. తాము పెకింగ్‌లో ఉన్నప్పుడు తమతో చైనా ఇండియా సరిహద్దు వివాదం ప్రస్తావనకు రాలేదన్నారు.

2668 సంస్థలకు రూ. 35 లక్షల గ్రాంట్లు

మార్చిలో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలిచే మంజూరు

కొత్తఢిల్లీ, మార్చి 25

ఇటీవల ఇక్కడ జరిగిన కేంద్రసాంఘిక సంక్షేమ మండలి సమావేశంలో 2268 సాంఘిక సంక్షేమ సంస్థలకు సుమారు రూ. 35 లక్షలువిరాళాలుగా మంజూరు అయాయి.

వీటిలో మొదటిసారి గ్రాంట్లు మంజూరు అయిన సంస్థల సంఖ్య 689. శిశు సంక్షేమంకోసం పాటుపడే 898 సంస్థలకు రూ. 13,54,800, మహిళా సంక్షేమం కోసం కృషిచేసే 815 సంస్థలకు రూ. 18,19,000 రూ. కేటాయించారు.

దేశంలో వికలాంగుల సంక్షేమముకోసం కృషి చేసే 86 సంస్థలకు రూ. 1,81,000 గ్రాంట్లు, సామాన్య సంక్షేమ కృషిలో పాల్గొంటున్న 628 సంస్థలకు సుమారు రూ. 7,30,000 గ్రాంట్లు మంజూరు అయినాయి.

సమాజ సంక్షేమ విస్తరణ కార్యకలాపాలు, విద్యాప్రమాణాల అభివృద్ధి, వైద్యసహాయం, అన్నవస్త్రాలు సుశిక్షితులైన సిబ్బంది నియామకము, కొన్ని రకాల సామగ్రుల కొనుగోలు మొదలైన వాటికోసం కేంద్రసాంఘిక సంక్షేమ మండలి స్వచ్ఛంద సంస్థలకు విరాళం యిస్తోంది.

శిశుసంక్షేమం, వికలాంగుల ఉద్ధరణ, మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న రామారమి 5,170 సంస్థలకు కేంద్ర సాంఘిక సంక్షేమమండలి1959 సంవత్సరాంతంవరకుసుమారు రూ. 297 లక్షలు సొమ్ము గ్రాంట్లక్రింద మంజూరు చేసింది.

కోనసీమ ద్రావిడ సంఘము 32 వ. వార్షిక మహాసభలు ది 28 సోమవారం (తెలుగుసంవత్సరాది) నాడు సాయంత్రము 4-00 గం. లకు చిక్కాడపల్లిలోని సంఘ ఆవరణలో శ్రీపప్పు సోమసుందరం అధ్యక్షతన జరుగుతాయి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భారత సేవక సమాజంగణనీయకృషి

అసెంబ్లీలో మంత్రి శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాద్, మార్చి 25

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భారత సేవక సమాజం విలువయినపని కావిస్తున్నదని నేడుఅసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పి డబ్ల్యు డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రకటించారు.

భారత సేవక సమాజం ముఖ్యంగా కాలువల త్రవ్వకంలో దాదాపు 25 లక్షల విలువగల పని నిర్వహించిందని శ్రీ అల్లూరి వెల్లడించారు. బి. ఎస్. ఎస్. కు చెల్లించిన బిల్లు మొత్తాలలో నాలుగు శాతం అది ప్రారంభించిన సమాజాభివృద్ధి కార్యక్రమం కోసము ప్రాజెక్టు అధికారులవద్దనే ఉంచబడుతున్నది. సమాజంవారే కార్మికులకు కుటీరాలు, తదితర సౌకర్యాలూ కల్పిస్తున్నారు ఇకపోతే నీటినిల్వయి, పారిశుద్ధ్యం, వైద్యసౌకర్యాల విషయమై ఇతర కంట్రాక్టర్లపట్ల అనుసరించే విధానాన్నే ప్రభుత్వం భారత సేవక సమాజం పట్ల కూడా అనుసరించి అ సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి వెల్లడించారు.

భారత సేవక సమాజం యీకృషిని జాతీయసేవగా పరిగణించి చేస్తున్నందున యీ పని పెండ్లు కోరకుండానే సమాజానికి అప్పగించబడిందని శ్రీ అల్లూరి వెల్లడించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 25	
ప్రారంభము	32 . 87
ముగింపు	32 . 84

బల్వంతరాయ్ మెహతా ప్రకటన

పార్లమెంటు సభ్యుడు శ్రీ బల్వంతరాయ్ మెహతా దక్షిణాఫ్రికాలో సాగిన క్రూరమయిన కాల్పుల్ని నిరసించారు. ఆయన ఆఫ్రికా వ్యవహారాల భారతీయ కౌన్సిల్ అధ్యక్షుని హోదాలో అక్కడి హత్యాకాండకు కౌన్సిల్ విచారాన్ని ప్రకటించారు. జాత్యహంకారంతోదక్షిణాఫ్రికాలోని మైనార్టీ ప్రజలు చెలాయిస్తున్న పైత్యం దారితీసినదాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

మలయా ప్రధాని విచారం

మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ ఆఫ్రికన్‌లపై దక్షిణాఫ్రికా పోలీసులు సాగించిన రాక్షసకృత్యములపట్ల తన విచారాన్ని వ్యక్తము చేశారు. బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు ఒక తంతిద్వారా అయన తన సంతాపాన్ని అందజేశారు. దక్షిణాఫ్రికాలో జరిగిన ఘోరకాండ శేవలం మానవ హక్కులకు వ్యతిరేకం; ఇటువంటి అన్యాయమైన, అమర్యాదాకరమైన సంఘటనలు కామన్వెల్తుదేశంలోజరుగవలసినవి కావు అని మలయా ప్రధాని అన్నాడు.

మేలో జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఈసమస్య చర్చకు

VIOLA
VIOLA
పరిమళ ద్రవ్యములు
ఫుడ్ కలర్స్
ఫ్రూట్ క్రష్‌లు
సిరప్స్
మరియు
సువాసన మిశ్రమములు:
మోడి అండ్ కం.
265, ప్రిన్సెస్ స్ట్రీట్, బాంబే-2

సాధారణ పద్ధతుల కెంతసమయములో మీలుపు
అర్జంటు డెలివరీ 6 గంటలలో
పైషన్స్
ఎలక్ట్రిక్ డైకనర్స

తెలంగాణాలో టోల్ టాక్సు రద్దు

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 25

రు. 17.15 కోట్ల మేరకు ఈనెలాఖరుతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్రశాసనసభ సప్లిమెంటరీ డిమాండ్లు ఆమోదించినది.

ఇందు రు. 62 కోట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనంగా కేటాయింపబడటమేకాక జిల్లా పరిషత్తులు పంచాయత్‌సమితులు ఇతర స్థానిక సంస్థలగ్రాంట్లు, వరంగల్‌లో మహాత్మాగాంధీ స్మారక వైద్యశాలలో రెండువందల పడకల ఏర్పాటుకు కొంతమొత్తం, హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలకు మంచినీటి సరఫరాను పెంచేందుకు ఉద్దేశింపబడిన మంజీరా బ్యారేజి, కాకతీయ ఫ్యాక్టరీ రాజమండ్రిపేపర్ మిల్లుకు తగు మొత్తాలుకలవు.

ఆమోదింపబడిన ఈ సప్లిమెంటరీ పద్దులో ప్రధానినెహ్రూ ఇతరప్రధాన వ్యక్తుల రాకసందర్భంగా పోలీస్ ఉద్యోగులకు పెరిగిన ట్రావెలింగ్ అలవెన్సు, జమ్మూ కాశ్మీర్‌లోను, కేరళ ఎన్నికల సందర్భంలోను మన పోలీస్ సిబ్బందివిధులనిర్వహణకు పంపబడటం వల్లనుబనఖర్చుమన రాష్ట్రంలోజరిగిన పంచాయతీఎన్నికల సందర్భములో బందోబస్తుఏర్పాటుకుబనఖర్చుచేర్చబడినవి

ఈడిమాండ్లపై జరిగిన చర్చకు ముక్తసరిగా ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ పేకమిటీ సిఫారసులపై తగునిర్ణయాల ప్రభుత్వంతీసుకొన్నదని సెలవు నిబంధనలు పెన్షన్‌రూల్సుగూర్చి పరిశీలించడం జరుగుతుందని వేతనాల సవరింపు ఫలితంగా ధరల పెరుగుదలసుగూర్చి జాతీయఅభివృద్ధిమండలిక్రితం సమావేశములోచర్చించినదనిఅన్నారు. ధరల అదుపులో పెట్టడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయమైఉన్నాయని లేనిచో మూడవ ప్రణాళికకై నిర్ణయించుకోబడిన ఖర్చు ఇంకాపెరిగే ప్రమాదమున్నదని తెలిపారు వీరు.

హరిజనులకు గృహవసతి కల్పనగూర్చి మాట్లాడుతూ ఆర్థికమంత్రి ఇప్పుడు అమలులో ఉన్న భూముల సేకరణ చట్టం అరుసంవత్సరాలక్రితం చేయబడినదని ఇది తగువిధంగా సవరింపబడగలదని అన్నారు.

తెలంగాణాలో టోల్ టాక్సు రద్దు చేయబడగలదని ఆంధ్రలో ఇట్టిదిలేదనీ ఇందువల్ల స్థానిక సంస్థ ఆదాయంలో కల్లోలాటును ప్రభుత్వం ఎలా భర్తీ చేయాలో ఆలోచించగలదన్నారు వ్యవసాయ కూలీల కనీస భృతి నిర్ణాయక కమిటీ నివేదిక అందినదని దీని పరిశీలన పూర్తిఅయినపిదప ప్రభుత్వం దీనిని విడుదలచేయగలదని వివరించారు శ్రీబ్రహ్మానందరెడ్డి ఏజెన్సీ ప్రాంతంలో కాఫీతోటల పెంపకం గూర్చి తొలుత గిరిజనులు వేతనాలకై నియోగింపబడుతారని తర్వాత రెండు మూడు సంవత్సరాల్లో వారి భూములు అలాట్ చేయబడుతాయని తెలిపారు.

శాసన మండలిలో గూడా 1959-60 పద్దు సప్లిమెంటరీ డిమాండ్లపై రెండు గంటలసేపు చర్చ జరిగినది. శ్రీ సి. శ్రీరామమూర్తి చర్చనుప్రారంభించారు

బనారస్ చీరెలు
వివాహాలకొరకు అరుదైన స్టాకువచ్చినది.
దయచేసి ఒకసారి రాగలరని ప్రార్థన.
నీలకంఠం సర్సింలు
బట్టల దుకాణం
కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాదు.
A. A.

శాసనసభ్యుల సంఘం ఏర్పాటు

భారత పార్లమెంటరీ గ్రూప్ ప్రాతిపదికపై

హైద్రాబాదు, మార్చి 25

భారత పార్లమెంటరీ గ్రూప్ శాఖ ఒకటి యిక్కడ ఏర్పడింది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సభ్యులు సమావేశమై యీ నిర్ణయాన్ని గైకొన్నారు.

ఈ శాఖలో సభ్యత్వం ఉభయ శాసనసభల సభ్యులకు పరిమితమై ఉంటుంది. భారత పార్లమెంటరీ గ్రూపువలెనే యిదీ పనిచేస్తుంది.

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు అధ్యక్షుడుగా యీ సమావేశం ఒక కమిటీని నియమించినది. శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు, రావినారాయణరెడ్డి గారలు ఉపాధ్యక్షులు, శ్రీ పి. వి. నరసింహారావు, వావిలాల గోపాలకృష్ణయ్యగారలు కార్యదర్శులు. మరో తొమ్మిదిమంది సభ్యులు మరికొందరు సభ్యుల్ని కోఆప్ట చేసుకోడానికి అధికారమున్నది.

భారత పార్లమెంటరీ గ్రూపునుండి యీ సంబంధించిన సమాచారాన్ని యావత్తు సేకరించి వచ్చే సమావేశం ముందుంచాలని కార్యదర్శులు కోరబడినారు.

అఖిలభారత సంస్థ ఆశయాలు సభ్యులమధ్య వ్యక్తిగత సంబంధాల్ని పెంపొందించడం, ప్రజా ప్రాముఖ్యం గల అంశాల్ని పరించడం, అనేక సమస్యలపై సభ్యులు, విదేశీ ప్రముఖ అతిథుల ప్రసంగాల్ని ఏర్పాటు చేయడం.

ఢిల్లీలో నాసర్ కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 25

ప్రెసిడెంట్ నాసర్ ఈ నెల 31న పార్లమెంటులో ప్రసంగిస్తారు. ఢిల్లీలో వీరు మూడు రోజులుంటారు. ప్రధాని నెహ్రూ తదితర భారత నాయకులతో సంప్రదించడంతోపాటు సమాజాభివృద్ధి ప్రాంతాన్ని దర్శిస్తారు. ఏప్రిల్ 10న బొంబాయి మీదుగా కరాచీ వెళ్ళేప్పుడు పత్రికాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతారు.

శాసనసభముందు రెండో రోజు పికెటింగ్

30 మంది ఆయుర్వేద విద్యార్థుల అరెస్టు

హైద్రాబాద్, మార్చి 25

ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ఈ రోజుకూడా శాసనసభ యెదుట పికెటింగ్ చేశారు. నేడు పికెటింగ్ చేసినవారితో 22 మంది విద్యార్థులు, 8 మంది విద్యార్థినులు ఉన్నారు. మరికొందరు విద్యార్థులు స్పీకర్ కారు ముందు పికెటింగ్ చేసినారు. వీరంతా అరెస్టు చేయబడినారు.

కన్జూమర్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ ఆఫీసు

శ్రీ ఎ. కిషన్ ప్రసాద్ గారు

తమ అమూల్యాభిప్రాయాన్ని ఇలా తెల్యచేస్తున్నారు. నేడు నా కంటి అద్దముల కొరకు తరుచుగా హార్డీ అండ్ కంపెనీ సికింద్రాబాదు పోవుచుంటిని. కాని కొందరు స్నేహితుల సలహా పై

డాక్టర్ లుఖ్మాన్ గారి నూతన షోరూం

'జనతా ఆప్టీషియన్స్'

నిజాంపాహిరోడ్ పోయియుంటిని. నేను ఒక దూరదృష్టివాను అద్దములచేయించితిని. నిజానికి డాక్టర్ గారి అనుభవమును, వారి పని తనము చూచి ముగ్ధుడనైతిని. వారు ప్రతి పనిని అతిశ్రద్ధగా తన పనిగాభావించి చేయుదురు. ఈ కారణమున ప్రతివారికి నమ్మికకలుగును. పేషెంటు అవసరము గ్రహించుటలో నేర్పరి. నా కంటి అద్దములు కంపౌండ్ నెంబర్ అయినను నాకు 24 గంటలలో ఇచ్చిరి నేను ఇతరత్రా మిత్రులకును సలహా ఇవ్వటమే మనగా వారు డాక్టర్ లుఖ్మాన్ గారి అనుభవముతో లాభపడగలరు. నేను వీరి విజయమును ఆకాంక్షిస్తున్నాను.

(సం) తేది 30-1-57

NB నీలకంఠం బాలకిష్టయ్య

కోఠీ, సుల్తాన్ బజార్

చేనేత చీరలు మరియు మిల్లు బట్టలకు ప్రఖ్యాత కేంద్రము A.A

వికారి సం॥ ఫాల్గుణ బ॥ చతుర్దశి వ 1-38 పూర్వా రా 6-54 తె వ 4-38 నుంచి (శాలివాహన శకము: 6-1-1882) 1960 మార్చి 26 శనివారము

> "తన భూమిం బరుల భూమిని ధనము లుపార్జింపవలయు ధరణీశునకున్, ధనములు మూలము రాజ్యంబునకును మూలమగు ధర్మమునకు నరేంద్రా!"
>
> -భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 26 శనివారము

దక్షిణాఫ్రికాలో హత్యాకాండ

దక్షిణాఫ్రికాలో ఆదికాలము నుండి ఆ దేశమున నివసించుచున్న ఆఫ్రికన్‌లు తమకు ప్రాథమిక స్వత్వములు కావలెనని కోరగా, ఆదేశానికి చెందక కొంతకాలము క్రింద అక్కడికి వలసివచ్చి స్థిరపడిన తెల్లవారు, ఆఫ్రికన్‌లమీద కాల్పులు జరిపిన వార్తలు పత్రికలలో ప్రకటితమైనవి. ఈ వార్తలు సమస్త మానవ ప్రపంచానికి అత్యంత విచారము కలిగించినవి. అమాయికులైన ప్రజలను హత్యాకాండకు గురిచేసి, దక్షిణాఫ్రికా ప్రభుత్వము అమానుషముగా వ్యవహరించినది. ఈ రాక్షస కృత్యమును ప్రపంచ మంతయును నిరసించినది. భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రకటించినట్లుగా మన దేశములో నలుబది సంవత్సరాల క్రింద పంజాబు రాష్ట్రము నందలి జిలియన్ వాలా బాగులో జరిగిన ఘోర హత్యా కాండను దక్షిణాఫ్రికా ప్రభుత్వము యీ వారము గావించిన మానవ ఘాతుక కృత్యములు స్మరింపజేయుచున్నవి. ఈ మారణ కాండ ఫలితముగా నాలుగు రోజుల క్రింద అరువదియారు మంది చనిపోయి, నూటయెనుబదియారుమంది గాయపడినారని చెప్పినచో యీదౌర్జన్యము యొక్క క్రూర స్వరూపమును సులభముగా ఊహించుకొనవచ్చును.

దక్షిణాఫ్రికా ప్రభుత్వవిధానమును గమనించుచున్నవారికి యీమానవ మారణహోమము ఆశ్చర్యము కలిగించుటలేదు. మొదటినుండి దక్షిణాఫ్రికా ప్రభుత్వము వర్ణద్వేష విధానమును అవలంబించుచు శ్వేత ముఖులు మాత్రమే మానవులనియు, శ్వేతేతరు లందరును జంతువులనియు భావించుచు, రంగుజాతులనుఅంటరానివారిగా జూచుచు,వారినిఅనేకఅవమానాలకుగురిచేయుచున్న సత్యముజగత్ప్రసిద్ధమైనది. గాంధీమహాత్ముని వంటివాడు, యీ జాతి ద్వేష విధానానికి గురియై దక్షిణాఫ్రికాలో పలుబాధలుపడి, ఒక మహోద్యమమును నిర్వహించవలసివచ్చినది. ప్రస్తుతము అమలు జేసిన నూతన శాసనాల ప్రకారము శ్వేతేతరులైన రంగు జాతులవారు, అనుమతిపత్రాలు లేకుండ, బాజారులలో తిరుగరాదు; కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో మాత్రమే వారు నివసించవలసియుండును. మాతృదేశములో ఆఫ్రికన్‌లు పరాయదేశీయులచేత యీవిధమైన నిర్బంధమునకు గురిచేయబడుచున్నారు. మాలపల్లెలవంటి ప్రత్యేక ప్రదేశాలలో తమ జన్మస్థానమందే, ఆఫ్రికన్‌లు నివసించవలసి వచ్చుచున్నది. ఆర్థికముగా, సామాజికముగా వారు పశువుల కన్న హీనముగాచూడబడుచున్నారు. మృగములను వేటాడినట్లుగా అక్కడి పోలీసువారు వారిని తుపాకులతో కొట్టివేయుట జరిగినది. ఈ విధమైన దుర్భర పరిస్థితులలో ఆఫ్రికన్‌లు తమ ప్రాథమికస్వత్వాల కొరకు పోరాటమును ప్రారంభించగా, వారిని సామూహికముగా హత్య చేయుటకు దక్షిణాఫ్రికా ప్రభుత్వము యేమాత్రమును జంకకపోవుట, మన పురాణాలలోని రాక్షసులు గ్రహించిన కార్యకలాపాలను జ్ఞప్తికితెచ్చుచున్నది.

దక్షిణాఫ్రికాలోని జాతి విద్వేష విధానము సరియైనది కాదనియు, అక్కడ నివసించుచున్న శ్వేతేతరులకు ప్రాథమిక స్వత్వాలు లభించవలెననియు ఐక్యరాజ్యసమితి పలుమారు తీర్మానాలు గావించినది. కాని జాతి దురహంకార పూరితమైన దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి తీర్మానాలను తృణీకరించి సమితి సమావేశాలను గూడ బహిష్కరించినది. ఐక్యరాజ్య సమితి నియమావళి ప్రకారము సమస్త మానవులకు సర్వదేశాలలో సమానముగా ప్రాథమిక స్వత్వాలు లభించవలెనని ఉద్ఘాటించ బడినది. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము కలిగిన దక్షిణాఫ్రికా ఆ సమితి ఆశయాలను అడుగడుగున ఉల్లంఘించుచు మూర్ఖముగా రాక్షస విధానాలను అమలు చేయుచున్నది.

ఈమధ్య కొంతకాలముక్రింద దక్షిణాఫ్రికాలో పర్యటించిన ఇంగ్లీషు ప్రధానమంత్రి మిస్టర్ మాక్మిలన్ ఒక బహిరంగసభలో ప్రసంగించుచు, యీజాతివిద్వేష విధానమునరియైనదికాదనియు, దక్షిణాఫ్రికా ప్రభుత్వము వివేకముతో తాను అనుసరించుచున్న పద్ధతిని మార్చుకొనవలె ననియు సూచించి యున్నారు. కాని రోగికి పథ్యము రుచించనట్లుగా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి యీ సూచన రుచించలేదు; అంతేకాదు ఇంగ్లాండు ప్రధాని మీద దక్షిణాఫ్రికా మంత్రులు విరుచుకొని పడినారు గూడ. దక్షిణాఫ్రికా ప్రభుత్వము అవలంబించుచున్న దండనీతి చిరకాలము కొనసాగజాలదు. ప్రపంచాభిప్రాయానికి వ్యతిరేకముగా, ఆఫ్రికన్‌లను ఇంకనుయెక్కువ కాలము అణచివేయుట జరుగజాలదు. దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికన్‌ల విమోచనోద్యమానికి ఐక్యరాజ్య సమితి సానుభూతి కలదు. ప్రపంచ రాజ్యాలు యీ విమోచనోద్యమమును బలపరచుచున్నవి. విముక్తి పోరాటములో వారికి విజయము కలుగవలెనని సమస్త ప్రపంచము కోరుచున్నది.

ప్రాపిడెంట్ ఫండ్ పథకం

న్యూఢిల్లీ, మార్చి 25

జనరలు ప్రావిడెంటు నిధికి కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ తప్పనిసరిగా చందాలు చెల్లించాలని నిర్ణయించినందున తద్వారా ఆ నిధికి సాలీనా రు. 3 కోట్లు అదనముగా చేరగలవు కేంద్రప్రభుత్వోద్యోగులు ఈపథకంపట్ల విముఖతను ప్రదర్శించిన మాట యదార్థమని లోకసభలో ఒకప్రశ్నకు సమాధానమివ్వబడినది.

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ భూములు

వెనుకబడినవారికి కాకుండా చేయడంపట్ల జిల్లా కాంగ్రెసు ఆక్షేపణ

ఖమ్మం, మార్చి 25

ఖమ్మంజిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతాలైన బూర్గుంపాడు, ఇల్లెందు, పాలవంచ తాలూకాలలోని ప్రభుత్వ అధీనంలో వున్న భూములు, ఆ ప్రాంతములోని వెనుకబడిన వర్గాలయిన కోయ, లంబాడీ,హరిజనులకు పట్టాలు యిచ్చి, వారి ఆర్థికస్థితి బాగుపరచడానికిగల ఉద్దేశాలకు భిన్నముగా ఈ ప్రాంతాలకు, ఈ వర్గాలకూ చెందని ఇతరులకు పట్టాలు మంజూరు చేస్తూండడం చాలా అన్యాయమని ఖమ్మంజిల్లా కాంగ్రెస్ సంఘం తీర్మానించింది.

ఆ ప్రాంతంలో వెనుకబడిన వర్గాలకు చెందనివారికి ఇప్పటివరకూ పట్టాలు యివ్వడానికి సూచించబడిన భూమి, ఏవిధంగానూ యివ్వడానికి అస్కారంలేకుండా ఈ సంవత్సరం జమాబందీలో పట్టాల అమళ్ళు నిలుపుదల చేయాలి దీని విషయంలో సరిఅయిన విచారణజరిగే పర్యంతం ఈ నిల్పుదల వుండాలి. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఎన్నివిజ్ఞప్తులు పంపుకున్నా యింతవరకూ ఎలాంటి సదుపాయం లభించలేదు. కాబట్టి అట్టి భూములు వెనుకబడినవారికి పంచే విషయంలో ఒక ప్రత్యేకాధికారిని నియమించి, లావునీ కమిటీలద్వారా వ్యవహరించాలని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యను యీ తీర్మానంలో అర్థించడం జరిగింది.

జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం స్థానిక వర్తక సంఘ కార్యాలయ భవనంలో శ్రీ శీలం సిద్దారెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా స్వాగతం చెప్పారు నూతనముగా ఈజిల్లాకుచేర్పబడిన భద్రాచలం, నూగూరు తాలూకాలనుండి అరుదెంచిన ప్రతినిధులకు ప్రత్యేకంగా స్వాగతం సమర్పిస్తూ ఈ కలయికపట్ల తమ హృదయపూర్వక సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం యిప్పటివరకూజరిగినకార్యక్రమాలను సమీక్షిస్తూ నివేదిక సమర్పించారు. సభకు ఆదాయవ్యయ వివరాల అంకెలు సమర్పించారు. కాంగ్రెసు సభ్యత్వాన్ని విరివిగా చేర్పించాలనీ ఆర్థికంగా సంస్థను బలపరచుకోవాలనీ కూడా శ్రీ మోరియా విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీయుతులు లక్కినేని నరసయ్య, దాసరి వెంకట్రాములు సంగిరెడ్డి, పానుగంటి పిచ్చయ్య,కాజా నాగభూషణం, ఆంజనేయశాస్త్రి, కందిమళ్ళ వెంకట్రామారావు, డి.దేశపతిరావు, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు తమతమ తాలూకా ప్రాంతాలలో తమ అనుభవాలనూ, కాంగ్రెసు కార్యక్రమాలనూ భవిష్యత్తులో చేయవలసిన పనులనూ గురించి విపులముగా వివరించారు,

ఖమ్మంలో ప్రతిష్ఠానం కాంగ్రెసు గెల్చుకోవాలి

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు తమ ఉపన్యాసంలో కాంగ్రెసుకార్యకర్తలనుఅభినందిస్తూ, ప్రసంగాలు తగ్గించి, బాధ్యతానిర్వహణంలో యెక్కువకాలం వినియోగించాలనీ, సంస్థలోగల లోపాలను తగ్గించడానికి యత్నించాలెగాని, ఊరికే నిరుత్సాహపడుతూ కూర్చోరాదన్నారు. అవినీతి అనేదానిని పారద్రోలడానికి సాయశక్తులా యత్నించాలనిచెప్పారు. అధికార వికేంద్రీకరణ ఆశయాలను సమితులలోనివారు సమగ్రంగా అర్థం చేసుకోవాలి. జిల్లాలో భూముల పంపకం కార్యక్రమంలో, అన్యాయాలు జరక్కుండా చూడగలమని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.కమ్యూనిస్టుల అరాచకచర్యలకు భయపడనవసరము లేదు. ప్రజలముందు మనం నిజాయితీతో వ్యవహరించాలి చీలికలున్నాయని అనుమానాలు పెట్టుకోరాదు. 1962 ఎన్నికలలో ఖమ్మంజిల్లాలో ప్రతిష్ఠానమూ కాంగ్రెసు పైవస్థం అయ్యేలా మనం ఏకోన్ముఖంగా కృషి చేయాలి. జిల్లాపరిషత్తుకు మైనర్ ఇరిగేషన్ నిర్వహణాధికారం సంక్రమించాక కార్యక్రమాలు లోటుపాట్లు లేకుండా జరుగుతాయని హామీయిస్తున్నాను. బంచరాయీభూములసేవ్యం రూల్సులోనే కొన్ని లోపాలున్నాయి. వీటిని సవరించడానికి ప్రభుత్వాన్ని కోరాలి; జిల్లా కాంగ్రెసు పక్షాన నిర్వహించబడనున్న వారపత్రికకు కార్యకర్తలంతా సహకరించాలి అని శ్రీ వెంగళరావు అన్నారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శీలం సిద్దారెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో తెలంగాణాలో గొప్పరాజకీయ పరిణామం యేర్పడిందన్నారు లోగడ స్వతంత్రపార్టీలో చేరినవారు వ్యక్తులుగా తిరిగి కాంగ్రెసులో చేరారనీ జిల్లాపరిషత్తుల అధికారాలు కొద్దికాలములో యింకా పెరుగనున్నాయనీ వివరించారు. లంచగొండితనం ఇంకా ఒకపెద్ద జబ్బులా పీడిస్తున్న మాట నిజమేనంటూ ప్రతివారూ నిర్దుష్టంగా వ్యవహరించడం అవసరం అన్నారు. గ్రామాలలోని కార్యకర్తలు దళాల వారీగావెళ్ళి, యింటింటికి కాంగ్రెసు ఆశయాలనూ సందేశాలనూ వినిపింపచేయాలనీ, నిర్మాణకృషిలో అంతా సన్నద్ధులుకావాలనీకూడా శ్రీసిద్దారెడ్డి ఉద్బోధించారు.

జిల్లాపరిషత్తుకు ఇతోధిక అధికారాలు

అనంతరం తీర్మానాలూ చర్చలూ ప్రారంభమయినవి.

"ప్రభుత్వ పరిపాలన ప్రకారం ఈ జిల్లాకు చేర్పబడిన భద్రాచలం, నూగూరు తాలూకాలలోని కాంగ్రెస్ వ్యవస్థ భాగాలుకూడా యీ జిల్లా అధీన సంఘాలుగా పరిగణించ బడడానికి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉత్తరువులు పంపాలనీ, ఖమ్మం పట్టణంలో అగ్నినిర్వాపక కేంద్రంఅత్యవసరంగా యేర్పాటుచేసి, అగ్నిప్రమాదాలనివారణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, వ్యవసాయఋణాలూ బావులత్రవ్వకం సబ్సిడీలు యిచ్చే అధికారం జిల్లాపరిషత్తుకు అప్పగించాలనీ ప్రభుత్వాన్నికోరుతూ ఏకగ్రీవంగా తీర్మానాలు జరిగినవి.

ఇల్లెందు, పాలవంచ, బూర్గుంపాడు తాలూకాలలోని భూముల నిల్పుదల చేసి, వెనుకబడిన వర్గాలకు పట్టాలను మంజూరు చేయించడానికి ప్రత్యేకాధికారినీ, లావునీ కమిటీలనూ నియమించాలనికూడా తీర్మానించ బడింది. పాలేరు ప్రాజెక్టు క్రింది భూమి

గిరిజన ప్రాంతాలుగా అనధికారికంగా వ్యవహరింప బడుతూన్న అశ్వారావుపేట, బూర్గుంపాడు ప్రాంతాలలో పంచాయతీ సమితులు ఏర్పాటు చేయాలనీ, ఖమ్మం తాలూకాలోని పాలేరు ప్రాజెక్టుక్రింద మొత్తంభూమినీ ప్రతిసం వత్సర రెండవపంటకు నీరు వదలి రైతుల ఆర్థికస్థితి అభివృద్ధికి తోడ్పడాలనీ ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానమైంది. ఇల్లెందు తాలూకాలో ప్రభుత్వ భూముల సేవ్యంచేస్తూవున్న వారికి పట్టాలు యిప్పించేకార్యక్రమం చురుకుగా కొనసాగాలనీ, కమ్యూనిస్టుల ఉద్యమకాలంలో నరికించిన అడవులు సేవ్యంచేసుకునే వారికి ఇంతవరకూ పట్టాలు మంజూరు కాకపోవడం శోచనీయమనీ వివరించ బడింది.

"మాభూమి" వారపత్రిక

కాంగ్రెసు సభ్యత్వం, కాంగ్రెసు కార్యకర్తల జైత్రయాత్ర, కార్యకర్తల రాజకీయ శిక్షణశిబిరాల నిర్వహణావసరాలను గురించి, ప్రత్యేక తీర్మానాలు జరిగినవి. "మాభూమి" అనే వారపత్రికకు ఆర్థిక సహాయం నిమిత్తం కార్యకర్తలూ మండల సంఘాలూ తీవ్రంగా కృషి చేయాలనీ కోరడం జరిగింది.

ఖమ్మం పట్టణంలో బస్సుస్టాండులో మంచినీరు, ప్రయాణీకుల వసతి సౌకర్యాలు యేర్పాటు కావాలనీ, ఎన్నో యిబ్బందులకు కారణమవుతున్న బస్సు ప్రయాణాలు సుగమం చేయాలనీ బస్సులసంఖ్యనుచాలాఅధికంచేయాలనీ మరో తీర్మానం జరిగింది.

జిల్లాకమ్యూనిస్టులదౌర్జన్యచర్యలను నిరసిస్తూ ఒకముఖ్యమైన తీర్మానం జరిగింది. వీరిచర్యలను ప్రభుత్వము తక్షణం అరికట్టాలని కోరడంజరిగింది.

తీర్మానాల అనంతరం శ్రీ హీరాలాల్ మోరియా కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

కలకత్తాలో ఇంటర్ విద్యార్థుల అల్లరి

సైన్స్‌పేపరుకఠినంగాఉన్నందున కుర్చీలు, బల్లలు విరుగగొట్టారు

కలకత్తా, మార్చి 25

కలకత్తా విశ్వవిద్యాలయంఇంటర్మీడియెట్ సైన్స్ పరీక్షలు నిన్నజరిగినప్పుడు వివిధ కేంద్రాలలో విద్యార్థులు అల్లర్లు జరిపి కుర్చీలు, బల్లలు, ఇతరవస్తువులు విరుగగొట్టారు; తలుపులు కిటకీలుకూడా విరుగగొట్టబడ్డాయి.

ఈసైన్స్‌పరీక్షకు 22 వేల మంది దాదాపు హాజరవుతున్నారు. వీరిలో చాలమంది సైన్స్ రెండో ప్రశ్నపత్రం చాలా కఠినంగాఉందన్నకారణంచేతవాకౌట్ జరిపారని ఒక అధికారి తెలిపారు. కొందరు విద్యార్థులు పరీక్షల కంట్రోలర్ ఆఫీసులోని ఒక అసిస్టెంటుపై దౌర్జన్యం జరిపారుకూడా.

గత మూడుదినాలుగాయీవిధంగా అల్లర్లు సాగుతున్నాయి.

పార్టీ విధానంపై కమ్యూనిస్టుల్లో చీలికలు

"విముక్తి" సేనను సిద్ధపరచాలని అతివాదుల వాదన

కొత్తఢిల్లీ, మార్చి 25

దేశ రాజకీయ పరిస్థితులను విభిన్నముగా సమీక్షించుటలో భారతకమ్యూనిస్టు పార్టీలో రెండు చీలికలున్నట్టు స్పష్టంగా తేలిపోయిందని పార్టీకి సన్నిహితంగా వున్న వర్గాల ద్వారా తెలియుచున్నది. తమ పార్టీముందు అనుసరించ వలసిన విధానంపైనకూడ విభేదాలేర్పడినవి.

శాంతియుత మరియు ప్రజాస్వామ్య పద్ధతులద్వారా పార్లమెంటుకు మరియు శాసన సభలకు వెళ్ళి అధికారాన్ని హస్తగతం చేసుకోగలమన్న ఆశ తమకేనాడో అడుగంటినదని అతివాదుల వాదన. ఈ వర్గానికి నాయకుడైన పార్టీ తాత్కాలిక కార్యదర్శి శ్రీ బసవ పున్నయ్య దేశంలో విప్లవం లేవదీయాలని అందుకు సిద్ధంగా "విముక్తి" సేనను సిద్ధం చేయాలని వాదిస్తున్నాడని రూఢిగా తెలియుచున్నది. అతివాదులు చైనా నుంచి ఉత్తేజాన్ని పొందుతున్నట్లు గూడ తెలియుచున్నది. తమ పార్టీ ఇంతవరకు నెహ్రూ మితవాదంపైన బుద్ధితక్కువచేత అతిగా ఆధారపడ్డదని, తద్వారా నెహ్రూ నాయకత్వం క్రింద ప్రతీఘాత శక్తులను బలపరుచుట జరిగిందని వీరివాదన. ఈ పరిస్థితులలో మెత్తని విధానంవల్ల పార్టీ మనుగడకే ముప్పు వాటిల్లగలదని వీరి అభిప్రాయం.

పార్టీలోని మితవాదులు దేశంలోని పరిస్థితులు విప్లవానికి అనుకూలముగా లేవని, నెహ్రూ నాయకత్వం క్రింద ప్రతీఘాత శక్తులు బలపడుటలేవని అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో అతి చాకచక్యంవల్లను,అమృతసర్ విధానాన్ని అనుసరించుటవల్లను, నెహ్రూ మితవాదం తమ పార్టీ పలుకుబడి బలపడుటకు దోహదకారి కాగలదని వీరి వాదన. ఈ వర్గానికి శ్రీ ఎస్. ఏ. డాంగే నాయకత్వం వహిస్తున్నారు. వ్యక్తిగత అభిప్రాయ భేదాలవల్ల యేర్పడ్డ ఈ విభిన్న విధానం తీవ్ర రూపం దాల్చినదని, ఈ విభేదాలను సమసింపజేయుటకై 7 గురు సెక్రెటేరియట్ సభ్యులతో గూడిన సంఘంచేసిన 15 రోజుల తీవ్రకృషి విఫలమైనట్టు తెలియుచున్నది. పార్టీ జాతీయ విధానాన్ని రూపొందించుటకు శ్రీయుతులు బసవ పున్నయ్య డాంగే, రణదివేలతో యేర్పడ్డ సంఘం పూనుకొన్నప్పుడు ఈ విభేదం తీవ్ర రూపం దాల్చినది.

శ్రీ బసవ పున్నయ్య మరియు శ్రీ డాంగే విభిన్న పార్టీ విధానాన్ని సూచిస్తూ వేరువేరు నివేదికలను సిద్ధపరచారు. ఈ స్థితిలో శ్రీ అజయ ఘోష్ బహుశా యివ్వనున్న సిద్ధాంతానికై నిరీక్షించుటకన్న పార్టీకి గత్యంతరంలేదు.

అతివాదులకు పార్టీ సెక్రటేరియట్‌లో అధిక బలమున్నటులతెలియుచున్నది. భారతకమ్యూనిస్టు పార్టీ కేంద్ర అధికార మండలి ఏప్రిల్ మొదటి వారంలో సమావేశమై పరిస్థితులను సమీక్షించ గలదని తెలియుచున్నది.

టెలిఫోను రేట్లు హెచ్చింపు

తిరిగి తగ్గించడానికి సంకల్పిస్తున్నట్లు లోకసభలో సుబ్బరాయన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 24

రవాణాలమంత్రి డా॥పి.సుబ్బరాయన్ 70మరియు 40 శాతం ఛార్జీలవసూలుచేసే ట్రంక్ కాల్స్ సమయాన్ని విస్తరింప జేయడానికి తాను ప్రయత్నిస్తున్నానని తన శాఖల డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ చెప్పారు.

ఆర్థిక మంత్రితో సంప్రతించి వచ్చే నెల 1 వ తేదీనుండి టెలిఫోన్ రేట్లు హెచ్చింపును తగ్గించేందుకు కూడా కృషిచేస్తానని అన్నారు. సంవత్సరానికొకసారి గాక మూడునెలలకొకసారి లేక నెలకొకసారి రేట్లు చెల్లించేటట్లు చూస్తానన్నారు. నెలకొకసారి వసూలు చేసేటప్పుడు బిల్లులు తయారుచేయడానికయ్యే అదనపుమొత్తాన్నికూడా చందాదారులు చెల్లించాలి.

ప్రతిపక్షాలవారి కోత తీర్మానాల్ని తోసివేసి సభ డిమాండ్లను ఆమోదించింది.

మద్దూరి అన్నపూర్ణయ్య వర్ధంత్యుత్సవము

పామర్రు, మార్చి 25

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున వయోజన విద్యాలయములో మార్చి 20 వ తేదీన శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య వర్ధంత్యుత్సవము జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, చాగంటి శరభయ్య శ్రీ అన్నపూర్ణయ్యగారి దేశసేవనుగొనియాడారు.

నిపుణుల కమిటీ సిఫార్సుల్ని తప్పక అమలు పరుస్తాం

సమ్మె విరమించాల్సిందిగా ఆయుర్వేద విద్యార్థులకు తిరిగి ఆరోగ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్, మార్చి 25

ఆయుర్వేదకళాశాల విద్యార్థులు సమ్మె విరమించి పరీక్షలకు హాజరు కావాల్సిందిగా నేడు తిరిగి ఆరోగ్య మంత్రి శ్రీ పి.వి.జి. రాజు విజ్ఞప్తి చేశారు.

శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసన సభలో ఆయుర్వేద విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తూ కావించిన ప్రకటనను ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య బలపరిచారు. మంత్రిప్రకటన దృష్ట్యా విద్యార్థులు ఆందోళనను విరమించడమే శ్రేయస్కరమని శ్రీ సుందరయ్య అన్నారు.

స్పీకర్ శ్రీ కాళేశ్వర్రావుకూడా విద్యార్థులు సమ్మె విరమించగలరని ఆశించారు.

ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు అసెంబ్లీలో ప్రకటనచేస్తూ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ప్రభుత్వ ప్రయత్నాలను గమనించకుండా సమ్మె చేస్తుండడం దురదృష్టకరమనీ నేడు వారు అసెంబ్లీ సభ్యుల కార్లనుకూడా అటకాయించారనీ అన్నారు.

స్పీకర్ జోక్యం కలిగించుకొని సభా భవనం వెలుపల తన కారుకూడా ఆపబడిందన్నారు.

ఇది చాల విచారకరమైన విషయమని ఆరోగ్య మంత్రి ప్రస్తావించారు. యువకుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికెంతో శ్రద్ధ, బాధ్యత ఉన్నవని అంతమాత్రాన క్రమశిక్షణ లేకుండా వ్యవహరించడాన్ని ప్రభుత్వం సహించజాలదనీ ఆయన అన్నారు.

ఆయుర్వేద విద్యార్థుల కోర్కె సమంజసమా కాదా అని విచారించేందుకు నిపుణుల కమిటీ పనిచేస్తున్నదని శ్రీ రాజు తెలిపారు. ఈ కమిటీ సిఫార్సుల్ని ప్రభుత్వం అమలు పరచగలదని ఆయన హామీ ఇచ్చారు కూడా. విద్యార్థులు సమ్మె విరమిస్తే ఎట్టిచర్యా ఏ విద్యార్థిపైగాని తీసుకోబడదని ఆయన తెలిపారు.

ఒకవేళ నిపుణుల కమిటీ అలోపతి పాఠ్యాంశాలను పాఠ్య క్రమంలో చేర్చాలని సిఫార్సు చేస్తే సీనియర్ విద్యార్థులు తమ ఆయుర్వేద పరీక్షతో పాటు ఆ కొత్త పాఠ్యాంశాలకుగాను పరీక్ష ఇచ్చేందుకు అనుమతించ బడుతుందనికూడా శ్రీ పి. వి. జి. రాజు హామీఇచ్చారు.

వివిధపద్దుల డిమాండ్ల వివరాలు

హైద్రాబాద్, మార్చి 25

వివిధపద్దులక్రింద రాష్ట్రశాసనసభ ఆమోదించిన డిమాండ్ల వివరాలు ఇలా ఉన్నాయి:

స్టాంపులు రు. 1235000, రిజిస్ట్రేషన్ రు. 2270000, శకటాలపై పన్నులు రు. 9221000,అమ్మకంపన్ను రు. 4617 వేలు, ఇతర పన్నులు వసూళ్లు వగైరా రు. 7025 వేలు, వైద్యం రు. 6104300,మైనులఆర్కియాలజీ రు. 415400 కరవు రు.9881600, ప్రాంతీయ-రాజకీయ పెన్షన్‌లు రు. 2745000, ఇతరరాష్ట్ర వర్క్సు రు. 3084000, పెన్షన్‌ల కమ్యూటేషన్ విలువలు రు. 9006 వేలు, ప్రావిడెంటుఫండ్సు రు. 31800, పెన్షన్‌లు రు. 26261700, స్టేషనరీ ప్రింటింగు రు. 9853100, తదితరములు రు. 19201800 ప్రజారోగ్యమైకేపిటల్ అంచనా రు. 12366200.

దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలో కొలంబో పథకం నిపుణులు

న్యూఢిల్లీ, మార్చి 25

ఈవేడు ఫిబ్రవరి మాసాంతాన దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలలో మొత్తం 427 మంది కొలంబో ప్రణాళిక నిపుణులు పనిచేస్తున్నారు. వీరు ఈ ప్రాంతంలో కొత్తవృత్తులను ప్రవేశపెట్టడానికీ లేక ఉన్నవాటిని అభివృద్ధి పరచడానికీతోడ్పడుతున్నారు.

ఈనిపుణులలో 40 మంది ఇండియాలో ఉన్నారు. అన్నిదేశాలలోకి ఇండోనేషియాలో ఎక్కువ మంది ఉన్నారు ఇండోనేషియాలో ఉన్న నిపుణుల సంఖ్య 120. ఆతర్వాత వరసగా ఫిలిప్పీన్సు, సింహళాలలో 78 గురు, 62 మంది ఉన్న

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మార్చి 27 ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 సంస్కృత కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 7-30 రాగలక్షణము: నాదచింతామణి 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా; 8-15 హిం-వా, 8-30 డి.శంకరబాయి ఖయాల్ -జాన్‌పురి, 8-45 పిల్లలకొత్త హిందీపాటలు, 9-00"బచ్చోంకేలియే" పిల్లలకు, 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి -స్త్రీల కార్యక్రమము- వికారి వీడ్కోలు రూపకము, ఉగాదిపాటలు, ఇష్టాగోష్ఠి, మంగళం, 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 డి.శంకరబాయి: ఖయాల్ సారంగ్, 2-10 ఉ-వా 2-20 బాలవినోదం పిల్లలకార్యక్రమం రారండోయ్, చప్పున చెప్పండి ప్రశ్నావళి, పొట్టిబావ వికారి డయిరీ, బాలవాణి, ఇవీ-అవీ. 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, రసాలము, ఉగాది సంగీతరూపకము- రచన: వి.ఆనందమూర్తి సంగీత నిర్వహణ: ఎమ్.జె. రావు, 7-00 తె-వా, 7-15 కన్నడశ్రోతలకు 7 30 హమ్‌దర్దీ- నాటిక- (ఉర్దూ) రచన: షాహిద్ బడయూనీ, 8-00 చిత్రసీమ, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-45 నాకాశ్మీర్ యాత్ర యశ్వంత సిన్‌హా ఆంగ్ల ప్రసంగము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటక సప్తాహం- ఆత్మవంచన రంగస్థల నాటిక రచన: బుచ్చిబాబు నిర్వహణ: నవ్యసాహితీసమితి, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైద్రాబాదు-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 నోరి నాగభూషణం, 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీత్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం పాత కొత్తల మేలిరలయిక సంగీతరూపకం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం ఫిల్మ్‌గీతం, అభ్యుదయగేయం చేయంగల విన్నపములు, 7-30 నోరి నాగభూషణం: వయొలిన్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఎమ్. లక్ష్మి నరసింహారావు: లలిత్ సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యబృందం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" కృష్ణభాగవతం లఘుకథ గరికపాటి కృష్ణమూర్తి, 7-30 అపురూప రాగములు, కీర్తనలు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, పాపల్లారా రారండి, వికారికి వీడ్కోలు రూపకము, బాలమందిర్ బాలలు, చిలుక పలుకులు, ఇకచాలు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మద్దులపల్లి లక్ష్మీ నరసింహ శాస్త్రి, 1-00 ప్రకటింపబడును 1-30 "రేడియో కళాశాల" చరిత్రగతులు- నాటిక నిర్వహణ: పి.ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు- కాకినాడ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కేరళ ప్రభుత్వంలోగల కమ్యూనిస్టు ఉద్యోగులు

కేరళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

త్రివేండ్రం, మార్చి 25

కేరళ ప్రభుత్వ పదవుల్లో కమ్యూనిస్టు ప్రభుత్వంఇదివరలో నియమించిన కొందరు కమ్యూనిస్టులు లేదాకమ్యూనిస్టు సానుభూతి పరులని తరువాత తేలినదనీ అలా ఎంతమంది ప్రభుత్వ పదవుల్లో ఉన్నారో తనవద్ద సమాచారంలేదనీ నిన్న కేరళ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై చెప్పారు అక్రమంగా, అన్యాయంగా తమ పార్టీ వారిని కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రభుత్వోద్యోగాల్లో నియమించినవిషయమై చేరిన ఫిర్యాయతులు పరిశీలింపబడుతున్నాయనికూడా ఆయన అన్నారు.

తమ పార్టీవారికి ఉద్యోగాలు కల్పించడం కోసమే ఏర్పాటు చేయబడిన పదవుల్ని రద్దుచేస్తారా అన్న ప్రశ్నకాయన అనవసర పదవుల్ని రద్దు చేయడానికి ఆలోచిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వోద్యోగులకు రాజకీయాభిప్రాయాలుండడంలో పొరబాటులేదనీ కాని వారు ఉద్యోగానికి వచ్చేముందు వారి రాజకీయ కార్యక్రమాన్నిగురించి దర్యాప్తు జరపడం అవసరమేననీ కూడా శ్రీ పట్టంతానుపిళ్ళై తెలిపారు.

కేంద్ర సాంఘికసంక్షేమ బోర్డు కార్యకలాపాలు

వికేంద్రీకరణపథకానుకూలముగా లేవని ఆంధ్రప్రదేశ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 25

ఆంధ్రప్రదేశ్‌లో అమలు పరచబడిన అధికార వికేంద్రీకరణకు అనువుగా కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు కార్యక్రమం సాగడంలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలిపించా అని నిన్న లోకసభలో శ్రీ హెచ్. సి. మాథూర్ (కాం) ఒక ప్రశ్న వేయగా, విద్యామంత్రి డా॥ కె. ఎన్. శ్రీమాలి ఆంధ్రప్రదేశ్‌లో అధికార వికేంద్రీకరణ పిమ్మట కొన్ని సమస్యలు ఎదురయ్యాయనీ ఆ విషయాలన్నీ ప్లానింగ్ కమిషన్‌తో చర్చించడం జరుగుతున్నదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోకూడా చర్చిస్తామనీ వివరించారు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయ కుశలోపరి, 7-40 లలిత సంగీతము: ఎస్. రాధాబాయ్, 8-00 మద్దులపల్లి లక్ష్మీ నరసింహ శాస్త్రి, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: ఎస్. రాధాబాయి, 9-30 హైద్రాబాద్ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడకు అధునాతన ఫౌండ్రీ

కేంద్రప్రభుత్వ ఫౌండ్రీసలహాదారుచే పరిశీలన

విజయవాడ, మార్చి 25

కేంద్రప్రభుత్వంవారి ఫౌండ్రీ నిపుణుడు శ్రీ ఎ. కెన్‌టిస్సర్ యీ వారంలో విజయవాడలో గల వివిధ పరిశ్రమలకు చెందిన ఫౌండ్రీ యజమానులకు తగుసలహాల నివ్వడానికి హైదరాబాద్‌నుండి వచ్చారు. ఆయన ఇక్కడ 5 రోజులు వున్నారు. ఆయన గౌరవార్థం స్థానిక పారిశ్రామికవాడలో ఆంధ్రప్రదేశ్‌లఘుపరిశ్రమల సంఘంవారు అల్పాహారవిందుచేశారు. ఆయనకు పరిశ్రమల సంఘ కార్యదర్శి శ్రీ రాజపద్మనాభరావు స్వాగతం చెప్పి స్థానిక పారిశ్రామికులను పరిచయంచేశారు. స్థానిక చిన్నపరిశ్రమల సర్వీసుయూనిట్ జూనియర్ ఇంజనీరు శ్రీ సి. ఎస్. రెడ్డి, హైద్రాబాద్ నుంచి వచ్చిన చిన్నపరిశ్రమల సర్వీసుయూనిట్ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎ. పూర్ణం, పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ లక్కరాజు నరసింహారావు ఫౌండ్రీల విషయమై ప్రసంగించారు.

శ్రీ కెన్‌టిస్సర్ ఫోర్డుఫౌండేషన్ తరపున భారతప్రభుత్వానికి సలహాదారుగా ఉంటున్నారు. వీరుఇక్కడి నుంచి తణుకు, రాజమండ్రి, కాకినాడలకు వెళ్తారు.

ఇక్కడగల మౌల్డర్స్ శిక్షణాకేంద్రాన్ని ఆధునిక యంత్రాలు కూర్చిన ఫౌండ్రీగా పెంచడానికితగిన సౌకర్యాలను పరిశీలించి ప్రభుత్వానికి శ్రీ కెన్‌టిస్సర్ సూచనలు ఇస్తారనికూడా తెల్సింది.

ఆంధ్ర మెట్రిక్యులేషన్ లెక్కల ప్రశ్నపత్రం

ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి మెట్రిక్యులేషన్ పరీక్షలుగతవారంలో జరిగినవి. స్థానికకేంద్రంలోపరీక్షార్థులు లెక్కలప్రశ్నపత్రం కఠినంగా వుండుటచేత ఆరోజుతర్వాత పరీక్షకు హాజరు అయ్యేఅవసరం లేదని చెప్పి చాలమంది ఇతరపరీక్షలకు హాజరుకాకుండానేఇంటిముఖంపట్టారు ఇలా వెళ్లిన వారిసంఖ్య 20 మంది దాకా వుంటుందని తెల్సింది.

22న ఆంధ్రప్రభుత్వ స్కూలు ఫైనలు పరీక్షలు ప్రారంభమైనవి.

మరికొందరు మున్సిపల్ ఉద్యోగుల తొలగింపు

పురపాలకసంఘ ప్రత్యేకాధికారి శ్రీ అజిత్‌సింగుఇటీవలవిద్యుచ్ఛక్తిశాఖలోని ఒక గణాంకశాఖ ఉద్యోగిని మరొకసహాయునీ ఉద్యోగాలనుంచి తాత్కాలికంగా తొలగించారు కొంతమంది బిల్లుకలక్టర్లు పురపాలక సంఘం యొక్క ఆదాయం దుర్వినియోగం చేసినదానిమీద తీసుకున్న చర్యలలో ఇదిఒకటి. (స్వ. వి.)

జులైనుండి వరంగల్‌లో ఇంజనీరింగ్ కాలేజి

శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య సూచన

వరంగల్, మార్చి 25

వరంగల్‌లో రానున్న విద్యాసంవత్సరంనుండి ఇంజనీరింగ్ కాలేజి ప్రారంభింపబడగలదని వరంగల్ మున్సిపాల్టీ అధ్యక్షుడు శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య నేడు సూచించారు.

శ్రీ బుచ్చయ్య వరంగల్‌కు ఇంజనీరింగ్ కాలేజి విషయమై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యతోను కార్మిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డితోను- వారు ఇటీవల వరంగల్ వచ్చినప్పుడు చర్చించారు.

శ్రీ ఒద్దిరాజు రాజేశ్వరరావు మృతి

ప్రముఖ వరంగల్ న్యాయవాది శ్రీ ఒద్దిరాజు రాజేశ్వరరావు తన 60వ యేట యీ ఉదయం మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు సోదరులు ఉన్నారు. కేరళ గవర్నర్ డా॥ బి రామకృష్ణరావు, రాష్ట్ర హోం మంత్రి శ్రీ మందుముల నరసింగరావులతోపాటు హైద్రాబాద్‌లో ఆంధ్రమహాసభ ఉద్యమంలో శ్రీ రాజేశ్వరరావు ప్రముఖంగా పాల్గొన్న జాతీయవాది.

పెదనందిపాడు కాల్వ పథకం

తృతీయ ప్రణాళికలో చేర్చబడిందని అల్లూరి ప్రకటన

హైద్రాబాద్, మార్చి 25

రు. 214 లక్షల 27 వేలు ఖర్చయే గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు కాల్వ పథకం తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో చేర్చబడిందని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న రాష్ట్రశాసనసభలో ప్రకటించారు.

ఈ అంశంపై శ్రీ ప్రగడ కోటయ్య, జి. రామస్వామిరెడ్డి, బి. వి. శివయ్య మంత్రి దృష్టికితేగా శ్రీ

నగర వార్తలు

హైకో-ఫ్యాబ్రిక్స్ సేల్స్ ఎంపోరియం ప్రారంభోత్సవం

హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘమునే నడుపబడు "హైకో-ఫ్యాబ్రిక్స్ సేల్స్ ఎంపోరియం"కు మిరాలం మండీ రోడ్డు. (పత్తర్‌గట్టి), శ్రీ రోషన్ అలీఖాన్, (మేయర్, హైదరాబాదు)చే 23వ తేదీన ప్రారంభోత్సవం చేయబడినది. వారు తమ ప్రారంభోపన్యాసములో భారత దేశములో చేనేత ఉద్యమమును గురించి జరుగుచున్న కృషిని వివరిస్తూ, చేనేత పరిశ్రమ ప్రాశస్త్యమును తెలిపినారు. ప్రజలు సాధ్యమైనంతవరకు వస్త్రావసరాలను చేనేత గుడ్డల ద్వారానే తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. తరువాత అల్పాహార విందు జరిగింది.

దుకాణాలు, వ్యాపార సంస్థలకు పండుగ అవకాశాలు

1951 హైద్రాబాదు దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టంక్రింద, ఉగాది, రంజాన్ పండుగల సందర్భంలో కొన్ని నిబంధనలను దుకాణాలకు, వ్యాపార సంస్థలకు వర్తించకుండా 19 రోజులపాటు, అంటే 11-3-1960 నుండి 29-3-60 వరకు (రెండురోజులు కలుపుకొని) ప్రభుత్వం మినహాయింపు చేసింది. దుకాణాలు, వ్యాపార సంస్థల యజమానులు తమ షాపులకు వారంలో వుండే సెలవు రోజున, అర్ధరాత్రి 12 గంటలు దాటకుండా మామూలుగా మూసే సమయంకంటె ఎక్కువసేపు తెరిచి వుంచుకోటానికి అనుమతించబడింది. ఈ మినహాయింపు గడువులో ఉద్యోగులకు ఎక్కువ కాలం పనిచేసినందుకు అదనపు భత్యాలు, సెలవు రోజులలో పనిచేసినందుకు బదులుగా గడువు తరువాత సెలవులు ఉపయోగించటానికి అవకాశం ఇవ్వాలి.

పరీక్షలకు హాలు టిక్కెట్లు

1960 మార్చి-ఏప్రిల్‌లలో జరిగే హెచ్. ఎస్. సి. ఉన్నత మాధ్యమిక బహుళార్థ సాధక పరీక్షలకు కూర్చునే విద్యార్థులందరి హాలు టిక్కెట్లు వారి వారి పాఠశాలలకు పంపబడ్డాయి. విద్యార్థులు వారి వారి పాఠశాలల నుండి హాలు టిక్కెట్లు పొందవచ్చు. ఉపాధ్యాయ వృత్తి జేస్తూ పరీక్షకు కూర్చుంటున్నవారు తప్ప మిగతా ప్రయివేటు అభ్యర్థులందరి హాలు టిక్కెట్లు వారి వారి చిరునామాలకు నేరుగా పంపబడ్డాయి. దరఖాస్తు ఫారాల విషయంలో ఏ అభ్యంతరాలు పెట్టని కొందరు అభ్యర్థులకు, వారు చిరునామా వివరంగా తెలియపరచనందున హాలు టిక్కెట్లు నేరుగా పంపబడలేదు. కాబట్టి అలా అందని వారంతా పరీక్షా కేంద్రాల ప్రధాన సూపరింటెండెంట్లను కలుసుకోవలసిందిగా సలహా ఇవ్వబడింది. వివరాలు నిర్ధారణ చేసుకున్నాక వారు పరీక్షకు కూర్చోటానికి అనుమతించబడగలరు. ఉపాధ్యాయ అభ్యర్థుల విషయంలో, వారి హాలు టిక్కెట్లు ఆయాప్రాంతాలకు చెందిన జిల్లా విద్యాశాఖాధికారులు, బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్, ప్రాంతీయ ఉప డైరెక్టర్లకు పంపబడ్డాయి.

శ్రీ మురార్జీ రావల్పిండి రాక

రావల్పిండి, మార్చి 25

పాకిస్థాన్- భారత దేశాలమధ్య అపరిష్కృతంగా మిగిలిఉన్న సమస్యల పరిశీలనకై పాకిస్థాన్ ఆర్థికమంత్రితో చర్చించేందుకు భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్న కరాచీ నుండి రావల్పిండికి వచ్చారు.

అల్లూరి చేసిన ప్రకటనలో ఆ ప్రాజక్టు పూర్తయితే 78,000 ఎకరాల భూమి సాగులోనికి వస్తుందన్నారు

కేంద్రానికి పంపిన యీ పథకంలో 28 మైళ్ళ కాలువ త్రవ్వబడుతుంది.

1959 మేలో దగ్గుపాడు (పెదనందిపాడు) కాల్వ పథకాన్ని నాగార్జున సాగర్ ప్రాజక్టులో భాగంగా అమలు జరపాలని గుంటూరు జిల్లా ప్లానింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని గుంటూరు కలక్టర్ రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినారన్నారు. దీనికి ప్రజలు విరివిగా ఋణాలిస్తారని పేర్కొనబడింది. ఈ సూచన పరిశీలనలో ఉంది.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 25

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు రకం	61-0-0	62-4-0
నెంబర్ 1	63-0-0	65-8-0
సాంబ పా॥	72-0-0	78-0-0
కొత్త బంగర్లు	65-8-0	73-0-0
నూకలు	35-0-0	45-0-0
కరంగల్ సాం. పా॥	85-0-0	67-8-0
కందులుపెద్దవి కొ॥	52-0-0	55-0-0
కందులుచిన్నవికొ॥	45-0-0	48-8-0
మినుములు	51-0-0	54 8-0
సెనగలు	44-0-0	45-0-0
తెల్లం	58-0-0	62-0-0
పెసళ్ళు కొ॥	48-0-0	55-8-0
తెల్లజొన్నలు	44-0-0	46-8-0
పచ్చజొన్నలు	39-0-0	42-8-0
మిరపకాయలు	180-0-0	240-0-0
పసుపు	97-0-0	99-0-0
ఉల్లిగడ్డ కొ॥	9-0-0	15-0-0
చింతపండు కొ॥	67-0-0	107-0-0
నల్లపులువలు	86-0-0	87-0-0
తెల్లనువ్వులు	95-0-0	108-0-0
నల్లనువ్వులు	41-0-0	43-0-0
పెద్ద కందిపప్పు	75-0-0	78-0-0
చిన్న కందిపప్పు	64-0-0	68-0-0
సెనగపప్పు	53-0-0	54-8-0
పెసరపప్పు	68-0-0	72-0-0
మినుప పప్పు	71-0-0	74-0-0
ఆముదాలు	67-0-0	68-4-0
లంకపిండి	47-0-0	48-0-0
ఇలాతికాయ చి॥	71-0-0	73-4-0
యెర్రి నువ్వులు	98-0-0	102-0-0
యెర్రి బొబ్బర్లు	51-0-0	55-0-0
(12 శేర్ల మణుగు)		
అల్లం	6-8-0	7-0-0
యెల్లిగడ్డ	5-0-0	8-8-0
పల్కుమూనె	19-2-0	
ఆలుగడ్డ	3-8-0	44-4-0

ఈప్రకారం ఈ రోజు అయినధరలు వ్రాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వేలం నోటీసు

తి 1 వ ఏప్రిల్ 1960 నుండి, 31 వ మార్చి 1961 వరకు, ఉస్మానియా హాస్పిటలుకు సంబంధించిన సైకిలుస్టాండు యొక్క కాంట్రాక్టు 30 వ మార్చి 1960 మధ్యాహ్నము 12 గంటలకు సూపరింటెండెంటు ఆఫీసు నందు వేలం చేయబడును.

వేలం పాట పాడగోరువారు, పాట మొదలుపెట్టుకమునుపే రూ. 500/- (అయిదు వందలు) రెవెన్యూ డిపాజిట్టుక్రింద స్టేటు బ్యాంకు నందుగానీ, గవర్నమెంటు ట్రెజరీయందుగానీ కట్టి వేలంవేయు సమయమున చలాను హాజరుపరిచేది.

ఈ వేలమునకు సంబంధించిన నిబంధనలు, సదరుఆఫీసు నుండి పని చేయుకాలములందు ఉదయం 10 గం॥ మొదలు సాయంత్రము 4 గం॥ వరకు పొందవచ్చును.

యమ్. బహదూర్ ఖాన్
సూపరింటెండెంటు,
ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాదు-దక్కన్.

రంజాన్ కొనుగోలు

అతిసరసమైన ధరలకు దర్శించండి
గోకుల్‌చంద్ రతన్‌చంద్
బట్టల వ్యాపారము.
పత్తర్‌గట్టి, హైదరాబాదు. ఫోన్: 4971.
బెనారెస్, బెంగుళూరు, సేలం, బాంబే తదితర
సిల్కు చీరెలతో కొత్త స్టాకు వచ్చినది.
మా షాపు రేపు (ఆదివారము) తెరచియుండును.
[A. A.]

6 వ సంయుక్త వారము

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

(హైద్రాబాద్‌లో నిర్మించబడినది)

దీపక్ మహల్ — హైద్రాబాద్.
చిత్రా — సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.
పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.
— నవయుగ రిలీజ్.

(Trnpix)

నేటి రాత్రి — నేటి రాత్రి

అన్ని థియేటర్లు క్రిక్కిరిసిన ప్రేక్షకులచే అలరాడుచున్నవి.
కథ, సంభాషణలు, సంగీతము, శృంగారములతో గొప్పగా తీయబడినదని వేనోళ్ళ పొగడబడుచున్న చిత్రం.
ఘర్ సన్సార్ వంటి ఉత్తమ చిత్రమును నిర్మించిన పుష్పా పిక్చర్స్ వారి మరియొక సాంఘిక చిత్రం.

పుష్పా పిక్చర్సు వారి:

* పహిలీరాత్ *

తారాగణం- సోహరాబ్ మోడి, లలితాపవార్, సుధేశ్‌కుమార్, నిమ్మి, నంద, రెహమాన్, జీవన్, శీలా కాశ్మీరి, జానీవాకర్.

దర్శకత్వం: పి ఎల్. సంతోషి. — సంగీతం: ర వి. — నిర్మాతలు: ఏ. ఏ. నదియాద్వాల.

ప్రభాత్ — హైద్రాబాద్.
అలంకార్ — సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
సోమ, మంగళ వారములు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.
— జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

14 వ సంయుక్త వారము

'సాధన' వంటి మరియొక ఉత్తమచిత్రమని ప్రేక్షకులచే ప్రశంసింపబడినది.

బి. ఆర్. ఛోప్రాస్

ధూల్ కా ఫూల్ (హిందీ)

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, నందా, మన్‌మోహన్‌కృష్ణ, లీలాచిట్నీస్, దేశిఇరాని & సుశీల్‌కుమార్.

దర్శకత్వం: యాష్ ఛోప్రా. — సంగీతం: యస్. దత్తా.

దిల్‌షాద్ — హైద్రాబాద్.
ప్యారడైజ్ — (ఎయిర్-కండిషన్డు) సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥

6 వ వారము: సాదియా - ఔరంగాబాదు. — 2వ వారం: దీపక్ - లాతూర్

మూవీస్ (ప్రై) లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

ప్రతి ఆట క్రిక్కిరిసిన ప్రేక్షకులచే థియేటర్లు నిండుచున్నవి.
ధైర్య సాహసములతో కూడి ఆనందమునిచ్చే ఉత్తమ చిత్రం.

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన *

(గేవాకలర్‌లో) (తెలుగు)

నటీనటులు: శివాజీగణేశన్, జెమినీగణేశన్, యస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి మొ॥
నిర్మాత అండ్ దర్శకత్వం: బి. ఆర్. పంతులు

సుభాష్ - ముషీరాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
— శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)



వర్షాక్ పంపింగ్ సెట్

భారత దేశంలో రైతులు తమ పొలాలకు నీరు నరపడా చేయడానికి, కిర్లోస్కర్ పంపింగ్ సెట్లనే కోరుకుంటారు. ఎందుకంటే అవి సరసమైన ధర గలిగి శక్తివంతమైనవిగా వుండి, వాటిపై నమ్మకంతో ఆధారపడి వుండవచ్చు. మీ అవసరాలకు సరిపోయేవిధంగా సరియైన సైజు పంపుసెట్టును ఎన్నుకొని ఎక్కువ పంటను పండించండి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, (సౌత్ సతారా జిల్లా)

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సేల్స్ డిపో ఆఫీసు:
మెసర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
4,5 దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

మెట్రిక్ పద్ధతి అమలు

రైల్వేలలో కూడా



1960 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి భారతీయ రైల్వేలలోని కమర్షియల్ శాఖలన్నీ మెట్రిక్ పద్ధతి తూకాలు, కొలతలు అవలంబిస్తాయి.

- దూరాన్ని కిలోమీటర్లలో చెబుతారు (1 కిలోమీటర్ = 5 ఫర్లాంగులు)
- సామానులు, సరుకులు మెట్రిక్ తూకాలలోనే బుక్ చేస్తారు (1 కిలోగ్రాం = 36 తులాలు; 1 క్వింటల్ = 2 మణుగుల 27 శేర్లు; 1 మెట్రిక్ టన్ను = 0.98 ప్రస్తుత టన్ను)

సరుకులు, సామానుల బుకింగ్ కాగితాలపై తూకాల వివరాలను మెట్రిక్ పద్ధతిలో వ్రాయండి.

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి-ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA-59/599

నేడే 2-30 గం॥ లకు బ్రహ్మాండమైన
విడుదల

మీ కుటుంబమునకు విశోదాత్మకమైన చిత్రం.

రహత్ మహల్ : ముషీరాబాదు.

రవుతూ పిక్చర్సు

నిత్యకల్యాణంపచ్చతోరణం

తా: కృష్ణకుమారి, చలం, గుమ్మడి, రమణారెడ్డి, సంధ్య, కె. వి. యస్. శర్మ సూర్యకాంతం, రాజేశ్వరి నటించినది.

దర్శకత్వం: యస్. ఆర్. పినిశెట్టి. సంగీతం: పెండ్యాల.

8 వ విజయవంతమైన వారము

రాజేశ్వర్ - సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-00, మరియు 9-30 గం॥

గమనిక: 3-4-1960 వరకు త్రిరోజ్ రెండు థియేటర్లలోను మూడు ఆటలు కలవు.

ఉదయ శ్రీ పిక్చర్స్ విడుదల.

(Nima)

నేటి రాత్రి నేటి రాత్రి

దేశభక్తి, వీరశృంగారరసములతో కూడిన గొప్ప చారిత్రాత్మక చిత్రరాజము

ది నేష్ ఫిలిమ్స్

సమ్రాట్

పృథ్వీరాజ్ చౌహాన్

(రాణి సంయుక్తగాథ) (హిందీ)

నటీనటులు: పృథ్వీరాజ్, అనిశాగుప్త, ఉల్హాస్, నర్పూ, బి. ఎమ్. వ్యాస్, ప్రేమాదీప్, సుందర్, మీలాబాక్, మరియు చాంద్ ఉస్మాని.

సంగీతం: వసంత్ దేశాయ్. దర్శకత్వం: హర్ శుఖభట్. లిరిక్స్: భరత్ వ్యాస్.

ఒకే పర్యాయము:

రాయల్ హైద్రాబాద్. క్రిష్ణా హైద్రాబాద్.

నేడు 8 ఆటలు: 8-30, 6-30, 9-30. నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

[Trupix] —శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad (A.P

లేఖాపత్రం

గార్లలో జాతీయ జెండా మాయం

ఆర్యా!

ఇటీవల గార్లగ్రామంలో అనాదిగా వుంటూ వస్తూన్న జాతీయ పతాకాన్ని కొందరు దుండగులు పెరికివేసి మటుమాయం చేయడం జరిగింది. ఇది మూడవ పర్యాయంగా ఈ దుష్కృత్యానికిఒడిగట్టారు. ఆ చారపరిశారంగా ఈ జండా ఎల్లప్పుడూబజారులో వుండటంవల్ల ఆబజారును జండాబజారు అనే నామం ఏర్పడింది. మొదటిసారి జండా తొలగింపబడగా తిరిగి మళ్ళీ అదే ప్రదేశంలో క్రొత్తజండాను స్థాపించడం జరిగింది. తిరిగి మళ్ళీదుండగులు జండాను మటుమాయం చేశారు. గత 17-1-60 నాడు రాత్రి మొదటి సంఘటన మళ్ళీ 24-1-1960 నాడు రెండవ సంఘటన తిరిగి 18-2-1960 నాడు మూడవ సంఘటన. ఈ దుష్కృత్యానికి కారణం యేమిటో సాధించేది యేముంటుందో అర్థం కావడంలేదు.

లోగడ కమ్యూనిస్టు దుండగులు మా ప్రాంతీయ కాంగ్రెస్ కార్యకర్తలపైన దౌర్జన్యం జరిపిన విషయం పాఠకులకు విదితమే. ప్రస్తుతం ఆ దుండగులు ప్రత్యక్షంగా మార్కొనలేక ఈ రకమైన దొంగ వ్యవహారాలకు పూనుకుంటున్నారు. జర్జరహితమైన వీరి ప్రవర్తన మరీ హీనస్థితికి దిగజారింది.

కాబట్టి వెంటనే ప్రభుత్వంవారు ఈ విషయంలో శ్రద్ధగైకొని దుండగులపై తగుచర్య జరిపించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

ఇట్లు
పి. జల్ రాం
కార్యదర్శి గార్ల మండల కాంగ్రెస్ కమిటీ.

నాల్గవ ఆర్యవైశ్య మహాసభ వివరాలు

మంచిర్యాల, మార్చి 25

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య నాల్గవ మహాసభ యీ నెల 19, 20 తేదీలలో ఆదిలాబాదు జిల్లాలో ముఖ్యకేంద్రమైన మంచిర్యాలలో జరిగినది. ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు శ్రీ కల్వ సూర్యనారాయణ అధ్యక్షత వహించినారు. (ఉపన్యాస వివరాలు ఇది వరలోనే గోల్కొండ పత్రిక ప్రకటించింది—సం॥)

శ్రీ బట్టు గోపాల్ మల్లేశం (జగిత్యాల) జాతీయ పతాకమును శ్రీ గుండా విశ్వనాథం (ఆసిఫాబాదు) వాసవి ప్రతిష్ఠోత్సవములను జరిపినారు. శ్రీ పందిరి వెంకట రత్నం వాసవి పూజను జరిపినారు.

శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త (ఎం. ఎల్. ఎ.) మహాసభను ప్రారంభించుచు వైశ్యులు ఉన్నతి పొందుచు ప్రస్తుత కాలానుగుణముగా మారవలెనని వైశ్యసంఘం ఉన్నతికి ప్రణాళికలు సిద్ధపరచి విద్య, వ్యాపారం మొదలగు రంగములలో ఉన్నతిపొందవలెనని వైశ్యులు మహాసభ కార్యక్రమములు జయప్రదముగా జరుగుటకు తోడ్పడవలెనని ఉపన్యసించినారు. ఆదిలాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షులు, శ్రీ నరసారెడ్డి సందేశమిచ్చారు.

శ్రీ అన్నవరపు సుబ్బారావు గుప్త (విజయవాడ) వైశ్య సంఘ సారస్వత ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము జరిపారు.

మొదటిరోజు మధ్యాహ్నం మహిళా సమ్మేళనము ఉభయభాషా ప్రవీణ శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన జరిగినది. మహిళాసమ్మేళన ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి గుండావీరమణి స్వాగతము చెప్పినారు. శ్రీమతి కొల్లాకనకపల్లి తాయారమ్మ "ఉభయభాషా ప్రవీణ" శ్రీ బత్తుల శామాక్షమ్మ శ్రీమతి కల్వకుంట్ల సరస్వతి శ్రీమతి లీలావతి గార్లా శ్రీమతి సులోచనాబాయి మొదలగువారు ఉపన్యసించినారు. సాయంత్రం శ్రీ కె. బాలస్వామిగుప్త (అడ్వొకేటు) అధ్యక్షతన సన్మాన సమ్మేళనము జరిగినది. శ్రీ నాగోర్ వెంకట కృష్ణారావు (చెన్నూరు) స్వాగతము చెప్పినారు వైశ్యనాయకులు శ్రీ కె. లక్ష్మీనారాయణ (వరంగల్) సమ్మేళనమును ప్రారంభించినారు. జిల్లా పరిషత్, సమితి మున్సిపల్ గ్రామ పంచాయతి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు సభ్యులు, శాసనసభ్యులు కౌన్సిల్ సభ్యులు మొదలగువారందరికి సన్మానము చేయబడినది.

రెండవరోజు శ్రీ బొడ్డుబాపిరాజు (ఏలూరు) అధ్యక్షతన కవిపండిత సమ్మేళనము జరిగినది. ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. రాజన్న స్వాగతము చెప్పినారు. "విద్వాన్" శ్రీ గరెగి సత్యనారాయణగుప్త (విజయవాడ) సమ్మేళనమును ప్రారంభించినారు. కవులు, పండితులు తమ రచనలు వినిపించి సన్మానము పొందినారు. "కవిపాదుపా" శ్రీ కొప్పరావూరి సత్యనారాయణ (విజయవాడ) రచించిన "విమలమంత్రి" గ్రంథమును శ్రీ కాకి రామారావు (ఏలూరు) ఆవిష్కరించినారు.

ఒక కరీంనగరం బీదవిద్యార్థి సహాయమునకు విజ్ఞప్తి చేయగా సుమారు ఎనిమిదివందల రూపాయలు వసూలు అయినవి. సూర్యాపేట వాస్తవ్యులు శ్రీ వెంపటి బుచ్చయ్య శ్రేష్ఠి యీ విద్యార్థిని తనయింట వుంచుకొని చదువుచెప్పించి పోషించుటకు వాగ్దానముచేసినారు.

ఆచార్య గరెగి వీరరాఘవ గుప్త వ్యాయామప్రదర్శనలు జరిపినారు. శ్రీ చెల్లాకుల వెంకటేశ్వరగుప్త హరికథ చెప్పారు. శ్రీమతి నాళం వనజాగుప్త (రాజమండ్రి) శ్రీమతి గుండా సుందర శేషమాంబ (విజయవాడ) కుమారి గుండా కరుణామయి (మంచిర్యాల) పాట కచేరీలు జరిపారు. శ్రీ నీలా జంగయ్య (దేవరకొండ) బృందముచే బుర్రకథ చెప్పబడినది. మంచిర్యాల నాటక కళా సమితిచే "పునర్జన్మ" బాలానంద సంఘం వారిచే "కరుణామయి" ఆదిలాబాదు మహిళా మండలి వారిచే "చిన్నాన" అను నాటకములు ప్రదర్శించబడినవి. కుమారి విజయ (వరంగల్) నృత్యము జరిగినది. యీక్రింది తీర్మానములు అంగీకరించబడినవి.

వైశ్యమహిళా సదనమును స్థాపించవలెనని శృంగేరి పీఠాధిపతులు వైశ్యులను నిందించుతూ ప్రచురణ తెచ్చినందున దానిని రద్దు పరచువరకు వారిని ఏ విధముగ గూడ గౌరవించవద్దనీలక్షరూపాయలనిధిని పోగుచేయాలనీ ప్రతి కన్యకాపరమేశ్వరి దేవాలయము మహాసభకు సంవత్సరమునకు వంద రూపాయలు విరాళమియ్యవలెననీ వెనుకబడిన జాతుల విషయములో పుట్టుకతో శాకుండ ఆర్థిక పరిస్థితుల ననుసరించి తక్కువ సంపాదనగల బీద వారందరికి వెనుకబడ్డ వారికిగల సౌకర్యములనే కలుగజేయవలెననీ ఆంధ్రప్రదేశ్ సేల్సు టాక్సు చట్టము క్రింద డబ్బు కట్టనిదే అపీల్ చేయకూడదన్న సెక్షన్‌ను రద్దుపరచవలెననీ తీర్మానాలు చేయబడ్డాయి.

కొత్త సంవత్సరమునకు ఎన్నికలు జరిగి శ్రీ కె. ఆర్. కృష్ణయ్య చెట్టి (రిటైర్డు సెషన్స్ జడ్జి) అధ్యక్షులుగా శ్రీ కొలిశెటి మల్లయ్య శ్రేష్ఠి కార్యదర్శిగా యిరువై యొనిమిది మంది సభ్యులతో కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది. శ్రీ కె. సి. గుప్త మహాసభ కార్యదర్శి శ్రీ గుండా రాములు ఆహ్వాన సంఘం కార్యదర్శి అభివందనలతో రెండురోజుల కార్యక్రమము ముగిసినది.

నేటి రాత్రి నేటి రాత్రి

మీనాకుమారి అత్యుత్తమంగా నటించిన

మాయా ఆర్ట్ పిక్చర్సు వారి *మధు*

ప్యాలెస్ హైదరాబాదు. అజంతా సికింద్రాబాద్.

రోజూ 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30. రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Trupix) —హింగూస్థాన్ (పై) లిమిటెడ్ విడుదల.

రాకపోకలు

సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి మాసూమా బేగం 30 వ తేదీ రాత్రి బయలుదేరి కాకినాడ వెడతారు. తిరిగి ఏప్రిల్ 1వ తారీఖు ఉదయం వస్తారు.

దేవాదాయ, ధర్మాదాయాల, సహకార శాఖల మంత్రి, శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఏప్రిల్ 1వ తేదీ ఉదయం బయలుదేరి భద్రాచలం వెడతారు. తిరిగి 6వ తేదీ సాయంత్రం రాజధాని చేరుకుంటారు.

హోం శాఖామంత్రి శ్రీ మందుల నరసింగరావు, 29 వ తేదీ సాయంత్రం బయలుదేరి కరీంనగరం వెడతారు. వన్నారం, వాస్నాపురం కూడ పర్యటించి, 31 వ తేదీరాత్రి హైద్రాబాదు వస్తారు. మంత్రి తిరిగి ఏప్రిల్ 2వతారీఖున ఉదయం బయలుదేరిపరంగల్లువెళ్ళి, మరునాడు సాయంత్రం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

పరిశ్రమల శాఖామంత్రి, శ్రీ ఎస్. సుబ్బారెడ్డి 28 వ తేదీరాత్రి బైలుదేరి నెల్లూరు వెడతారు. తిరుమలై కొండలు, సత్యవీడు, పసతుర్రు, తడుకుపేట, బుగ్గా అగ్రహారం కూడా పర్యటించి, ఏప్రిల్ 2, 3 తేదీలలో మద్రాసులో మకాం చేస్తారు. ఏప్రిల్ 5వ తారీఖునుంచి తోటపల్లి-గూడూరు పర్యటించి, 7వ తేదీ హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌లో ఆంధ్రదేశ సంగీతాన్ని గూర్చి ఈమధ్య గోష్ఠి జరిగినది. శ్రీబందాకనకలింగేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రదర్శింపబడిన కూచిపూడి నృత్యంలోని ఒక ఘట్టాన్ని ఇందు తిలకింపవచ్చును.

11న్నర కోట్ల ఖర్చుతో సహకార సంఘాల అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 25

వర్తమానసంవత్సరంలో సహకారసంఘాల అభివృద్ధి నిమిత్తం జాతీయ సహకారాభివృద్ధి, గిడ్డంగుల బోర్డువారు రూ. 11.37 కోట్ల ఖర్చుతోకూడిన పథకాన్ని రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధి నిమిత్తం రాష్ట్రాలకు యీ బోర్డుద్వారానే ఆర్థిక సహాయాన్ని అందచేస్తోంది. పరపతి, మార్కెటింగు, ప్రొసెసింగు నిల్వవంటి వివిధ రంగాల సహకారోద్యమానికి సంబంధించి యీ పథకం తయారు చేయబడింది.

ప్రస్తుతం ఉన్న సొసైటీలను పునరుజ్జీవనం చేయడంవల్లనేమి, కొత్తవాటిని నెలకొల్పడం వల్లనేమి, వచ్చే సంవత్సరంలో సుమారు 28,440 సేవా సహకార సంఘాలు ఏర్పడగలవని అంచనా వేయబడింది. పెద్ద సొసైటీల నిర్మాణ కార్యక్రమం నిరుడు ఏప్రిలు నుంచే విరమించబడింది. ఈ సొసైటీలలో సహాయానికి అర్హమైన వాటికి పథకంలో తగు కేటాయింపు చేయబడింది.

ద్వితీయ ప్రణాళిక నాలుగో సంవత్సరం అంతం నాటికి సుమారు 1574 మార్కెటింగు సొసైటీలు ఏర్పాటు అవుతాయి: 1960-61 లో మరో 257 సంస్థలను ఏర్పాటు చేయడంగాని పునర్వ్యవస్థీకరించడంగాని జరుగుతుంది. అంటే ఆ సంవత్సరాంతంనాటికి యీ సంస్థల సంఖ్య 1831 కి పెరుగుతుంది. ముసాయిదా పథకం ప్రకారం 1960-61 వ సంవత్సరానికి మరో 121 ప్రొసెసింగు యూనిట్లు ఏర్పాటు అవుతాయి. 298 మార్కెటింగు సొసైటీల గిడ్డంగులను, 718 గ్రామీణ గిడ్డంగులను ఏర్పాటు చేయడానికి కూడా పథకంలో అవకాశం కల్పించబడింది.

గుడివాడలో సన్మానసభ

గుడివాడ, మార్చి 25

స్థానిక ఇ.ఎఫ్.జి.యం. హైస్కూలులో శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున శ్రీ చెన్నుపల్లి సుబ్బారాయ కవికి గత వారాంతాన సన్మానము జరిగింది. సన్మానసభకు శ్రీ ప్రత్తిగొడుపు రాఘవరాజు అధ్యక్షత వహించారు. శ్రీమతి డి. ఆర్. కనకమ్మ దైవప్రార్థన చేశారు.

రైతు హలముచే సాగుచేయుచున్నాడు, కవి కలముచే సాగుచేయుచున్నాడు. హనుమంతుడు లంకను నాశనము చేసినట్లు మేము బూర్జువా సిద్ధాంతమును నాశనము చేస్తామని అధ్యక్షులు ఉపన్యసించారు. శ్రీ సుబ్బారావు గోఘోష, సందేశం మున్నగు తమ కావ్యాలలోని పద్యాలు చదివి వినిపించారు.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు శ్రీ భారతీ సమితి తరఫున సన్మాన పత్రమును, ఖద్దరు శాలువను, శ్రీ డి. ఎలీషా ఇ. ఎఫ్. జి. యం, హైస్కూలు తరఫున పద్యరత్నములను కవికి సమర్పించారు. శ్రీయుతులు కె ప్రకాశరావు, బి. విష్ణుశర్మ, కె. దేవదాసులు శ్రీ సుబ్బారావు కవిత్వమును గొనియాడారు. శ్రీ సుబ్బారావు భారతీ సమితి వారిని, శ్రీ దుర్గా మల్లికార్జునరావును అభినందించారు శ్రీ దుర్గా మల్లికార్జునరావు వందన సమర్పణం చేశారు.

వెండి బంగారాల ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం
హైద్రాబాద్, మార్చి 25
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం: 4690

బంగారం	131-0-0
అశోక్ ఫిన్స్	131-8-0
నవరసు	85-0-0
వెండి తు॥100కి	219-4-0
చిల్లర తు 1 కి	2-3-6

[మొదటి పేజి తరువాయి]

చిన తరువాత యీసోదాలు ప్రారంభమయ్యాయి. ఈసోదాలు కొన్ని ప్రజాభద్రతాచట్టంక్రింద జారీఅయిన వారంట్లు ఆధారంగా జరిగినందున దక్షిణాఫ్రికా ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో అవాంతర స్థితిని ప్రకటించే అవకాశం లేకపోలేదనిభావిస్తున్నారు.

బహుశా దేశ వ్యాప్తసమ్మె?

సోమవారంనాడుదక్షిణాఫ్రికాలో అనుసరించబడేసంతాపదినం-హర్తాళ్-మున్నగునవి కొనసాగింపబడి దేశవ్యాప్త సమ్మెగా రూపొందవచ్చునని కూడా అనుకుంటున్నారు. ఈ ఉద్యమంలో ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు కూడా చేరుతున్నందున పరిస్థితిమరింత తీవ్రతరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

దక్షిణాఫ్రికా మొండితనం

ప్రపంచమంతా దక్షిణాఫ్రికాకల్లోలాల్ని తీవ్రంగా నిగనిస్తున్నప్పటికీ తన ప్రభుత్వం విధానాల్లో ఏ మీ మార్పు లేదోదని ప్రధాని డా॥ వెర్వోర్డ్ గత రాత్రి ప్రకటించాడు.

గత రాత్రి పార్లమెంటులో డా॥ వెర్వోర్డు ప్రసంగిస్తూ ఆఫ్రికన్‌లకుతెల్లవారి రాజకీయ హక్కుల్ని పాదాక్రాంతం చేయడంద్వారా దక్షిణాఫ్రికాను విమర్శిస్తున్న దేశాల స్నేహాన్ని తాను కొనబోనని అన్నాడు ప్రతిపక్షాలవారు డా॥ వెర్వోర్డు మొండితనాన్ని విమర్శించారు.

గత సోమవారం కల్లోలాల అనంతరం పలువురు ఆఫ్రికన్‌లు విదేశాలకు వలసపోయే అవకాశాలకోసం కూడా వెతుకుతున్నారు.

ఇకపోతే తెల్లవారు భారీ యెత్తున దక్షిణాఫ్రికాలో మారణాయుధాలు కొంటున్నారు

ఫ్రాన్స్, రష్యాల మధ్య ఒప్పందం

నికిటా కృశ్చేవ్ ప్రతిపాదన

ప్యారిస్, మార్చి 25

వార్సా ఒప్పందపురాజ్యాలు, నాటో కూటమి రాజ్యాల మధ్య ఒక నిరాక్రమణ ఒప్పందం కుదరడం వాంఛనీయమని రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ నిన్న ప్రతిపాదించాడు.

ఫ్రెంచి ప్రధాని మైకేల్ డెబ్రే తను గౌరవార్థం కావించిన విందు అనంతరం ఒక ప్రకటనచిస్తూ కృశ్చేవ్ ఫ్రాన్స్, రష్యాలమధ్య ఒక ఒడంబడిక జరగాలని సూచించారు.

శాంతిని సాధించి నిలవరించడానికి ఫ్రాన్స్, రష్యాలు ఐకమత్యంతో మెలగాలని కృశ్చేవ్ అన్నాడు. అంత మాత్రాన ఫ్రాన్స్‌కు దాని స్నేహరాజ్యాలకు మధ్య చిలికలు తేవాలని తాము కోరడంలేదనికూడా కృశ్చేవ్ స్పష్టపరిచాడు.

ప్రతీకారం చెయ్యాలనేవారుంటే మాకేమీ భయంలేదు. వారికి మేము జవాబు చెప్పగలము. కాని పరిస్థితులు అంతవరకు రాకూడదనే మా కోర్కె అని కృశ్చేవ్ అన్నాడు.

తరువాత నిరాయుధీకరణను తాము చిత్తశుద్ధితో కాంక్షిస్తున్నామని కృశ్చేవ్ పేర్కొన్నాడు. ఆయుధాల కంట్రోలు వ్యవహారంలో నోటిమాటలు ఏమీ పనిచేయవన్నారు.

ప్యారిస్ పుర మందిరంలో జరిగిన సభలోకూడా మాట్లాడుతూ కృశ్చేవ్ జర్మనీ సైనికతత్వం పనికిరాదనీ దాన్ని ప్రోత్సహించడం ప్రమాదమనీ అన్నాడు. తనకు జర్మనీఅన్నా జర్మనులన్నా ద్వేషంలేదనీ సైనికీకరణను వ్యతిరేకిస్తున్నావనీ కృశ్చేవ్ ప్రస్తావించాడు.

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యొక్క సామాన్య సమావేశము చార్ముల్ షహాలో ఉన్న కార్పొరేషన్ హాలులో 1960 సం॥ మార్చి 31వ తేదీ సా॥ 3-0-0 గంటలకు ఈ క్రింది విషయములను చర్చించుటకుగాను సమావేశము జరుగును.

1. గత సభాచర్య ధ్రువీకరణ.
2. ప్రశ్నలు.
3. లా కమిటీ తీర్మానము:- కార్పొరేషన్, స్టాండింగ్ కమిటి తదితర కమిటీల విధానమును గురించిన బైలాస్.
4. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదులో జరుగనున్న పదకొండవ భారత జాతీయ సాంఘిక సేవా సమావేశములకు హాజరుకానున్న అతిథులకు పౌరసన్మానము గురించి.
5. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- చంపబడు జంతువులమీద వసూలు చేయు రుసుము విషయమై-షర్షన్ జి. వి.ఎస్. హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్.
6. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ - ప్రజారోగ్యశాఖ - గౌరవనీయ కుష్ఠునివారణ - కుష్ఠు గృహముల ఉద్యోగస్థుల సముదాయము విషయమై.
7. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- లెజిస్‌లేటివ్ సంఘముల కార్యదర్శులకు మరియు అధ్యక్షులకు పౌరసన్మానము విషయమై.
8. మునిసిపల్ కార్యదర్శి గమనిక:- శ్రీ రాజ్ రెడ్డిగారి మృతి సందర్భముగా స్టాండింగ్ కమిటీకు మరియు ప్రత్యేక కమిటీలకు సభ్యుని ఎన్నిక విషయమై.
9. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి పౌరసన్మానము విషయమై.
10. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ నియోజకవర్గపు జాబితాను తయారు చేయుట - స్వల్ప మార్పులుగల ఆరంభపు లిస్టులను ముద్రించుట విషయమై.
11. సభ్యులు శ్రీ మహేంద్రజిగారి ప్రతిపాదన:- మునిసిపల్ కార్పొరేషను హాలులో మాజీ మేయర్ శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజ్ ఫొటోను ఉంచుట.
12. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ఆక్సాయిలుశాఖ తనకి ఉద్యోగులకు ఒక స్టేషన్ వ్యాగన్ (జీప్) కొనుట విషయమై.
13. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- కేంద్ర సహాయముతో హైదరాబాదు, సికింద్రాబాదు నగరములలో భిక్షుక గృహములనునిర్మించుట.
14. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వ్రాతసాదనములలో అయిన అధిక వ్యయమును మంజూరి చేయు విషయమై
15. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ న్యాయసలహాదారుల ప్రతిఫలము హెచ్చించు విషయమై.
16. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- ఆంధ్ర మునిసిపల్ ఛేంబర్ సైర్ మనుల సర్వసభ్య సమావేశమునకు మరియు మునిసిపల్ కమిషనర్ల సమావేశమునకు హాజరగు ప్రతినిధులకు సన్మానము చేయు విషయమై.
17. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- పోలీసు, ఫైర్ సర్వీస్ శాఖలనుండి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు రావలసిన రు.15,000/-లు వసూలు విషయమై.
18. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ఋణము తాలూకు 27-3-1959 తేదీగల G. o (Ms) No. 825 L. A. ప్రకారము మంజూరు అయిన రు. 2.5 లక్షల కిస్తీ చెల్లింపు విషయమై.
19. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైద్రాబాద్ అండ్ సికింద్రాబాద్ జంట నగరముల సర్వే విషయమై.
20. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- 1958 - 59 సంవత్సరమునకు గాను ఆప్తలోమక్ దవాఖాన ఉపయోగము కొరకు వరికరముల కొనుగోలు విషయమై.
21. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- హైదర్‌గూడలో పురపాలక సంఘపు భూమిని కొనుటకు శ్రీమతి ఇందిరాదేవి దరఖాస్తు విషయమై
22. ఆక్సాయిల్ జాయింట్ కమిటీ తీర్మానము:- జాయింట్ ఆక్సాయిల్ కమిటీ అనువర్తించ వలసిన కార్యక్రమము గురించిన బైలాస్ విషయమై.
23. స్టాండింగ్ కమిటీ తీర్మానము:- సికింద్రాబాద్ కాంటోన్‌మెంట్ బోర్డును ఆక్సాయిల్ కార్టన్‌లో చేర్పుట విషయమై.
24. పరామర్శ తీర్మానము:- శ్రీ హరిసర్వోత్తమరావుగారి మృతి విషయమై శ్రీ కె. వి. వి. నరసింహాచారి పరామర్శ తీర్మానము.

సం॥ ఆర్. ఆర్. మహేంద్ర
మునిసిపల్ కార్యదర్శి.

22 వ దిగ్విజయ వారం!

కలియుగ వైకుంఠుని చూడకున్న నేడే దర్శించండి!
తిరుపతి దృశ్యాలను కనులకు కట్టునట్లు చూపించబడినది.

పద్మశ్రీ వారి
శ్రీవేంకటేశ్వరమహాత్మ్యం (బాలాజీ)
డైరెక్షన్... పి. పుల్లయ్య బి.ఎ.

నటీనటులు: యన్. టి. రామారావు, సావిత్రి, నాగయ్య, గుమ్మడి, యస్. వరలక్ష్మి, జానకి, మొ॥

సాగర్ హైద్రాబాదు. సెలెక్ట్ టాకీస్ బొల్లారం.

ఆటల సమయాలు: 2-00, 6-00 మరియు 9-45.

12 వ వారం: సుందర్ - ఖమ్మంమెట్టు. 6 వ వారం: దిల్ కుష్ - లోధ. 4 వ వారం: ప్రేమ్ - నల్గొండ. 7 వ వారం: కృష్ణ - సూర్యాపేట. మరియు రాధాకృష్ణ - మహబూబ్‌నగర్.

(Trupix)